RNI/APTEL/2023/85189

# పల్నాటి సాక్షి

ప్రజా వారధి పల్నాటి సాక్షి

జాతీయ తెలుగు దిన పత్రిక


పల్నాటి సాక్షి
జాతీయ తెలుగు దినపత్రిక
పల్నాటి సాక్షి తెలుగు డైలీ దినపత్రికలో పని చేయుటకు, ఆంధ్ర, తెలంగాణ, లోని పలు జిల్లాలకు రిపోర్టర్స్ కావలెను.
జిల్లా బ్యూరో, జిల్లా ఇన్‌చార్జ్, జిల్లా స్టాఫ్ రిపోర్టర్, జిల్లా క్రైమ్ రిపోర్ట్, జిల్లా యాడ్స్ రిపోర్టర్, నియోజకవర్గ డివిజన్ ఇన్‌చార్జ్, నియోజకవర్గ ఆర్సి ఇన్‌చార్జ్, మండల రిపోర్టర్
ఆసక్తి ఉన్న రిపోర్టర్స్ ఈ నెంబర్‌కి కాల్ చేయగలరు
ఎడిటర్ సైదారావు : 8919255756
జిల్లా ఇన్‌చార్జ్ : జ్యోతిరాజు 9440538222, 8919137592

సంపుటి : 03 సంచిక : 126 ప్రచురణ : గుంటూరు సంపాదకులు : నంబూరి చిన్న సైదయ్య ఆదివారం 2-11-2025 పేజీలు: 8 వెల : రూ. 3/-

CIRCULATED AT ANANTAPUR, GUNTUR, KRISHNA, EAST & WEST GODAVARI, PRAKASAM, NELLORE, VISAKHAPATNAM, VIZIANAGARAM, KURNOOL, KADAPA, SRIKAKULAM, CHITTOOR


## కాశీబుగ్గ తొక్కిసలాటపై ప్రధాని మోదీ దిగ్భ్రాంతి...

- శ్రీకాకుళం జిల్లా కాశీబుగ్గ ఆలయంలో తొక్కిసలాట
- 9 మంది భక్తుల మృతి
- ఘటనపై తీవ్ర విచారం వ్యక్తం చేసిన ప్రధాని మోదీ
- పీఎం జాతీయ సహాయ నిధి నుంచి ఎక్స్‌గ్రేషియా ప్రకటన
- మృతుల కుటుంబాలకు రూ. 2 లక్షల ఆర్థిక సాయం
- గాయపడిన వారికి రూ. 50,000 పరిహారం



పల్నాటి సాక్షి : ఆంధ్రప్రదేశ్‌లోని శ్రీకాకుళం జిల్లా కాశీబుగ్గ శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో తొక్కిసలాట జరిగి 9 మంది మరణించిన ఘటనపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ దురదృష్టకర సంఘటన అత్యంత బాధాకరమని పేర్కొన్నారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సంతాపం తెలిపిన ప్రధాని, బాధితులకు ఆర్థిక సహాయాన్ని ప్రకటించారు. ఈ ఘటనపై స్పందించిన ప్రధాని మోదీ, “ఆంధ్రప్రదేశ్‌లోని శ్రీకాకుళం జిల్లా కాశీబుగ్గ శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో జరిగిన తొక్కిసలాట అత్యంత బాధాకరం. తమ సన్నిహితులను, కుటుంబసభ్యులను కోల్పోయిన వారికి ప్రగాఢ సంతాపం తెలియజేస్తున్నాను. గాయపడినవారు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నాను” అని ఓ ప్రకటనలో పేర్కొన్నారు.

## కాశీబుగ్గ ఘటనలో బాధ్యులపై చర్యలు తప్పవు: సీఎం చంద్రబాబు





శ్రీకాకుళం, నవంబర్ 1పల్నాటి సాక్షి : శ్రీ సత్యసాయి జిల్లా, నవంబర్ 1: కాశీబుగ్గలో జరిగిన విషాద ఘటనపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పందించారు. జిల్లాలోని కదిరి నియోజకవర్గం తలుపుల మండలం పెద్దన్నవారిపల్లి ప్రజావేదికలో దీనిపై మాట్లాడుతూ.. కాశీబుగ్గపట్నంలో ఒక ప్రైవేటు వ్యక్తి వెంకటేశ్వర స్వామి దేవాలయం కట్టారని.. కార్తీకమాసం సందర్భంగా చాలా మంది దర్శనానికి వెళ్లారని అన్నారు.

మిగతా 2లో...

## కాశీ బుగ్గ ఘటనపై పవన్ కల్యాణ్ తీవ్ర దిగ్భ్రాంతి

శ్రీకాకుళం, నవంబర్ 1పల్నాటి సాక్షి : శ్రీకాకుళం జిల్లాలో పెను విషాదం చోటు చేసుకుంది. కాశీబుగ్గ వేంకటేశ్వరస్వామి ఆలయంలో తొక్కిసలాట జరిగి 10 మంది మృతిచెందారు. మృతుల్లో 9 మంది మహిళలు, 12 ఏళ్ల బాలుడు ఉన్నారు. మరో ఇద్దరికీ తీవ్ర గాయాలయ్యాయి. క్షతగ్రాతులని శ్రీకాకుళం రిమ్స్‌కు తరలించారు. కార్తీక మాసంలో వచ్చే ఏకాదశి కావడంతో ఆలయానికి భారీగా భక్తులు తరలి వచ్చారు. ఫస్ట్ ఫ్లోర్‌లోని స్వామివారి దర్శనం కోసం మెట్లు ఎక్కుతుండగా ఈ ఘటన జరిగింది. భక్తుల రద్దీతో రెయిలింగ్ ఊడిపడింది. ఈ క్రమంలో భక్తులు ఒకరిపై ఒకరూ పడటంతో తొక్కిసలాట జరిగింది. ఈ ఘటనలో మృతుల సంఖ్య పెరిగే అవకాశాలు ఉన్నాయి. సహాయక



చర్యలు కొనసాగుతున్నాయి. అయితే, ఈ ఘటనపై ప్రధానమంత్రి నరేంద్రమోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.

## కాశీబుగ్గ తొక్కిసలాట ఘటనపై హోంమంత్రి అనిత దిగ్భ్రాంతి..



శ్రీకాకుళం, నవంబర్ 1పల్నాటి సాక్షి : శ్రీకాకుళం జిల్లాలోని కాశీబుగ్గలో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. స్థానిక శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయంలో జరిగిన తొక్కిసలాటలో 9 మంది భక్తులు ప్రాణాలు కోల్పోయారు. ఈ దుర్ఘటనపై రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రమాద సమాచారం అందిన వెంటనే జిల్లా ఎస్పీ, ఇతర ఉన్నతాధికారులతో మాట్లాడి సహాయక చర్యలను ముమ్మరం చేయాలని ఆదేశించారు.

ఈ ఘటనపై హోంమంత్రి అనిత స్పందిస్తూ, “కాశీబుగ్గ ఆలయంలో తొక్కిసలాట జరిగి పలువురు భక్తులు మరణించారన్న వార్త నన్ను తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది. ప్రమాదం గురించి తెలియగానే అధికారులను అప్రమత్తం చేసి సహాయక చర్యలు చేపట్టాలని ఆదేశించాం. గాయపడిన వారిని వెంటనే ఆసుపత్రులకు తరలించి మెరుగైన చికిత్స అందించాలని సూచించాం. మృతుల కుటుంబాలకు నా ప్రగాఢ

## టీమ్ స్పిరిట్.. టెక్నాలజీతో మొంథాపై విజయం: సీఎం చంద్రబాబు

- మొంథాతుపాన్ యోధులను సత్కరించిన సీఎం చంద్రబాబు
- టీమ్ స్పిరిట్‌తోనే తుపాన్ నష్టాన్ని తగ్గించగలిగామని వెల్లడి
- టెక్నాలజీ, ఏఐసాయంతో విపత్తును ఎదుర్కొన్నామన్న సీఎం
- భవిష్యత్ కార్యాచరణ కోసం మాన్యువల్ రూపొందిస్తామని ప్రకటన
- గ్రామ స్థాయి వరకు హెచ్చరికల వ్యవస్థ ఏర్పాటు చేస్తామన్న చంద్రబాబు
- డ్రోన్ల ద్వారా పలువురి ప్రాణాలు కాపాడామన్న ముఖ్యమంత్రి

నవంబర్ 1పల్నాటి సాక్షి : మొంథా తుపాన్‌ను టీమ్ స్పిరిట్, ఆధునిక టెక్నాలజీతో సమర్థవంతంగా ఎదుర్కొన్నామని సీఎం చంద్రబాబు అన్నారు. ప్రభుత్వ యంత్రాంగం, ప్రజాప్రతినిధుల సమష్టి కృషితో పెను నష్టాన్ని నివారించగలిగామని ఆయన ప్రశంసించారు. శనివారం తన క్యాంపు కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో తుపాన్ సమయంలో అద్భుతమైన పనితీరు కనబరిచిన 137 మంది ‘మొంథా



ఫైటర్ల’ను ఆయన సత్కరించి, మెమొంటోలు, ప్రశంసాపత్రాలు అందజేశారు.

2 లో..

## పోలవరం ప్యాకేజ్‌పై మంత్రి కీలక ప్రకటన



మిగతా 2లో...

ఏలూరు, నవంబర్ 1పల్నాటి సాక్షి : పోలవరం ప్రాజెక్ట్‌ను ధ్వంసం, విధ్వంసం చేసింది వైసీపీ అని మంత్రి నిమ్మల రామా నాయుడు విమర్శలు గుప్పించారు. శనివారం వేలేరు పాడులో పోలవరం నిర్వాసితులతో ఏర్పాటు చేసిన సభలో మంత్రి మాట్లాడుతూ... పోలవరం నిర్వాసితుల ద్రోహి జగన్ అంటూ వ్యాఖ్యలు చేశారు. నిర్వాసితులకు కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.

## వైద్య సిబ్బందికి అపూర్వ అవకాశం, త్వరలో టీటీడీ శ్రీవారి



తిరుమల, నవంబర్ 1పల్నాటి సాక్షి : తిరుమల శ్రీవారి వైద్య సేవలు ఇక నుంచి మరింత విస్తరించబోతున్నాయి. తిరుమల తిరుపతి దేవస్థానంలోని అన్ని హాస్పిటల్స్‌లో శ్రీవారి వైద్యసేవను బలోపేతం చేసేందుకు చర్యలు చేపడుతున్నారు. ఈ మేరకు టీటీడీ ఈవో అనిల్‌కుమార్ సింఘాల్ అధికారులను ఆదేశించారు.

మిగతా 2లో...

ప్రస్తుతం శ్రీవారి సేవలకు వాలంటర్లకు అవకాశం కల్పిస్తున్న తరహాలోనే డాక్టర్లు, నర్సులు, హాస్పిటల్ సిబ్బందికి కూడా అవకాశం ఇవ్వనున్నారు. ఇందుకోసం ఆన్‌లైన్‌లో నమోదు చేసుకునే అవకాశం కల్పించాలని నిర్ణయించారు. అవసరమైతే ఇందుకోసం శిక్షణ ఇచ్చి మరీ వారి సేవలు వినియోగించుకోవాలని చూస్తున్నారు.

## ఢిల్లీ పేరుమార్చండి: అమిత్ షా, రేఖా గుప్తాలకు బీజేపీ ఎంపీ లేఖ

### ‘ఇంద్రప్రస్థ’గా మార్చాలని లేఖలో డిమాండ్ చేసిన ఎంపీ

దేశ రాజధానిలో పాండవుల విగ్రహాలను ఏర్పాటు చేయాలని డిమాండ్ ‘ఇంద్రప్రస్థ’గా మార్చడం ద్వారా భారతదేశ చరిత్ర భవిష్యత్తు తరాలకు తెలుస్తుందన్న ఎంపీ



ఢిల్లీ, నవంబర్ 1పల్నాటి సాక్షి : ఢిల్లీ పేరు మార్చాలని కోరుతూ బీజేపీ ఎంపీ ప్రవీణ్ ఖండేల్‌వాలా కేంద్ర హోంమంత్రి అమిత్ షాకు లేఖ రాశారు. ఢిల్లీ పేరు మార్చాలనే డిమాండ్లు ఈ మధ్య బాగా వినిపిస్తున్నాయి. ఈ నగరం పేరును ‘ఇంద్రప్రస్థ’గా మార్చాలని విశ్వహిందూ పరిషత్ ఎప్పటి నుంచో డిమాండ్ చేస్తోంది. తాజాగా ఒక ఎంపీ లేఖ రాయడం చర్చనీయాంశమైంది.

మిగతా 2లో...

మొదటిపేజీ తరువాయి

## కాశీబుగ్గ ఘటనలో బాధ్యులపై చర్యలు తప్పవు: సీఎం చంద్రబాబు

దీనిపై పోలీసులకు ముందస్తు సమాచారం ఇవ్వలేదని.. పోలీసులకు సమాచారం ఇచ్చి ఉంటే బందోబస్తు పెట్టేవాళ్ళమని చెప్పారు. తొక్కిసలాట ఘటనలో పది మంది చనిపోయారని.. ఇది చాలా బాధాకరమని ఆవేదన చెందారు. కొంతమంది ప్రైవేట్ వ్యక్తులు ఇలాంటి కార్యక్రమాలు చేయడం చాలా బాధాకరమని.. దీనిని పూర్తిగా ఖండిస్తున్నామన్నారు.

తుపానులో ముందస్తు ప్రణాళిక ద్వారా ఎక్కువ ప్రాణ నష్టం లేకుండా చూడగలిగామని.. తొక్కిసలాటలో ఇంతమంది మృతి చెందటం బాధాకరమన్నారు. ఈ ఘటనను ప్రభుత్వం చాలా సీరియస్‌గా తీసుకుంటుందని... విచారణ జరిపి బాధ్యులైన వారిపై చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఇలాంటి సంఘటనలు రాష్ట్రంలో జరగడానికి వీలు లేదన్నారు. తొక్కిసలాటలో చనిపోయిన కుటుంబాలకు సీఎం ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. దేవుడు సన్నిధిలో అమాయకులు ప్రాణాలు కోల్పోయారని బాధపడ్డారు. కాశీబుగ్గలో జరిగిన ఘటనపై దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు. చనిపోయిన వారి ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రెండు నిమిషాల పాటు మౌనం పాటించారు.

## పోలవరం ప్యాకేజ్‌పై మంత్రి కీలక ప్రకటన

పోలవరం ప్రాజెక్టు మొదటి దశకు [illegible] వేల ఎకరాలు అవసరం ఉందని.. ఇప్పటి వరకు 86, 900 ఎకరాలు సేకరించామని తెలిపారు. ప్రాజెక్టు రెండో దశకు 67,600 ఎకరాలు అవసరం ఉండగా.. ఇప్పటి వరకు 29,700 ఎకరాలు సేకరించినట్లు వెల్లడించారు.

సీఎం చంద్రబాబుగా ఉండగా మూడుసార్లు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజ్ అందజేసినట్లు తెలిపారు. వైసీపీ హయాంలో ఒక్క రూపాయి కూడా ప్యాకేజ్ ఇవ్వలేదని మండిపడ్డారు. 'మీ డబ్బులు మీకు ఇవ్వడానికి కూడా మానవత్వం లేని వ్యక్తి జగన్' అంటూ మంత్రి దుయ్యబట్టారు. పోలవరం నిర్వాసితుల కోసం కాలనీలు నిర్మించడానికి ఒక్క ఇటుక కూడా ఇవ్వలేదన్నారు. 739 కోట్ల రూపాయలతో 49 కొత్త కాలనీల నిర్మాణానికి టెండర్లు పిలిచామని గుర్తుచేశారు. అయితే కాలనీలు నిర్మించకుండా తాడేపల్లి ప్యాలెస్‌లో జగన్ మొద్దు నిద్రపోయారని ఎద్దేవా చేశారు. 17,200 కుటుంబాలకు కొత్తగా జనవరి నుంచి ఆర్ అండ్ ఆర్ ప్యాకేజ్ అమలు చేయబోతున్నామని ప్రకటించారు.

## టీమ్ స్పిరిట్.. టెక్నాలజీతో మొంథాపై విజయం: సీఎం చంద్రబాబు

ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. "ప్రతి సంక్షోభం మనకు ఒక అవకాశం. ఈసారి తుపాన్ నష్టాన్ని తగ్గించడంలో భాగస్వాములైన ప్రతి ఒక్కరికీ ప్రజల తరఫున ధన్యవాదాలు. ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అందరినీ సమన్వయం చేసుకుంటూ ముందుకెళ్తుందనడానికి ఈ విజయమే నిదర్శనం. ఈ అనుభవాన్ని భవిష్యత్తులో విపత్తుల నిర్వహణ కోసం ఒక మాన్యువల్‌గా రూపొందిద్దాం" అని పిలుపునిచ్చారు.

టెక్నాలజీతో నష్ట నివారణ

తుపాన్ల సమయంలో టెక్నాలజీ వినియోగంపై చంద్రబాబు ప్రత్యేకంగా ప్రస్తావించారు. "ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ (%ూ×%) మోడల్స్, 'అవేర్ 2.0' వ్యవస్థ ద్వారా తుపాను గమనాన్ని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాం. మానిటరింగ్, అలెర్ట్, రెస్క్యూ, పునరావాసం, సాధారణ పరిస్థితుల పునరుద్ధరణ అనే ఐదు సూత్రాల ఫార్ములాతో నష్టాన్ని తగ్గించగలిగాం. రియల్ టైమ్‌లో హెచ్చరికలు జారీ చేసి ప్రజలను అప్రమత్తం చేశాం" అని వివరించారు. సమర్థ నీటి నిర్వహణతో రాయలసీమలో కరువును జయించినట్లే, టెక్నాలజీతో కోస్తాంధ్ర తుఫాన్ల ప్రభావాన్ని తగ్గిస్తున్నామని అన్నారు.

క్షేత్రస్థాయిలో సమష్టి కృషి

తుపాన్ సమయంలో చేపట్టిన సహాయక చర్యలను ముఖ్యమంత్రి కొనియాడారు. "డ్రోన్ల సహాయంతో ఎంతో మంది ప్రాణాలను కాపాడాం. పర్చూరు వాగులో చిక్కుకున్న షేక్ మున్నాను, ఒక ప్రార్థనా మందిరంలో ఉన్న 15 మందిని రక్షించిన విషయాన్ని గుర్తుచేశారు. ముందస్తుగానే 602 డ్రోన్లను సిద్ధం చేశామని, కాలువల్లో పూడిక తీయడం వల్ల భారీ వర్షాలకు కూడా వరద ముప్పు తగ్గిందని అన్నారు. మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలతో పాటు సీఎస్ స్థాయి నుంచి గ్రామ స్థాయి వరకు అంతా కలిసి పనిచేయడం వల్లే ఇది సాధ్యమైంది" అని తెలిపారు.

త్వరలో గ్రామ స్థాయి వరకు హెచ్చరికల వ్యవస్థ

త్వరలోనే రాజధాని నుంచే నేరుగా గ్రామ స్థాయి వరకు హెచ్చరికలు పంపే వ్యవస్థను ఏర్పాటు చేస్తామని చంద్రబాబు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్, మంత్రులు అనిత, కందుల దుర్గేష్, వాసంశెట్టి సుభాశ్, డోలా బాలవీరాంజనేయ స్వామి, పలువురు ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## ఢిల్లీ పేరుమార్చండి: అమిత్ షా, రేఖా గుప్తాలకు బీజేపీ ఎంపీ లేఖ

ఢిల్లీ పేరును 'ఇంద్రప్రస్థ'గా మార్చడం ద్వారా అది చారిత్రక, సాంస్కృతిక, నాగరికత మూలాలను ప్రతిబింబిస్తుందని ప్రవీణ్ ఖండేల్‌వాలా పేర్కొన్నారు. నగరంలోని పాత రైల్వే స్టేషన్, అంతర్జాతీయ విమానాశ్రయాల పేర్లను కూడా మార్చాలని బీజేపీ ఎంపీ ఆ లేఖలో కోరారు. దేశ రాజధానిలో పాండవుల విగ్రహాలను ఏర్పాటు చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.ప్రయాగ్‌రాజ్, అయోధ్య, ఉజ్జయిని, వారణాసి వంటి నగరాల పేర్లు వాటి మూలాలకు అనుగుణంగా ఉన్నాయని, అలాంటప్పుడు దేశ రాజధాని పేరు కూడా అలా ఎందుకు ఉండకూడదని ఆయన ప్రశ్నించారు. నగరం పేరును 'ఇంద్రప్రస్థ'గా మార్చడం ద్వారా భారత దేశ చరిత్ర, సంస్కృతి, పాండవుల నీతి, ధర్మం భవిష్యత్తు తరాలకు తెలియజేసిన వారమవుతామని ఆయన అభిప్రాయపడ్డారు. ఢిల్లీ పేరు మార్పునకు సంబంధించిన లేఖను అమిత్ షాతో పాటు ముఖ్యమంత్రి రేఖా గుప్తాకు కూడా పంపించానని ప్రవీణ్ ఖండేల్‌వాలా తెలిపారు.

## వైద్య సిబ్బందికి అపూర్వ అవకాశం, త్వరలో టీటీడీ శ్రీవారి వైద్యసేవ

తిరుపతిలోని టీటీడీ పరిపాలనా భవనంలో టీటీడీ ఈవో అనిల్‌కుమార్ సింఘాల్ ఈ అంశంపై సమీక్ష నిర్వహించారు. దేవస్థానం అదనపు ఈవో సీహెచ్ వెంకయ్య చౌదరి, జేఈవో వీరబ్రహ్మం ఈ రివ్యూ మీటింగ్ లో పాల్గొన్నారు.శ్రీవారి వైద్య సేవలకు అవసరమైన ప్రత్యేక సెల్, విధివిధానాలు రూపొందించాలని సింఘాల్ ఈ సందర్భంగా సూచించారు. ముఖ్యంగా అశ్విని, ఆయుర్వేద, స్విమ్స్, బర్డ్, చిన్నపిల్లల ఆసుపత్రుల్లో వాలంటరీ వైద్యుల సేవలు వినియోగించుకోవాలని ఆయా విభాగాల డైరెక్టర్లకు ఈవో సూచించారు.

# ప్రతి కుటుంబానికి పెద్ద కొడుకు సీఎం చంద్రబాబు

### ఎన్టీఆర్ భరోసాతో పేదల బతుకులకు ఆసరా
### పింఛన్లు పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న
### కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం

కాజులూరు / కె. గంగవరం, పల్నాటి సాక్షి :- ప్రతి కుటుంబానికి పెద్ద కుమారునిలా సీఎం చంద్రబాబు నాయుడు వ్యవహరిస్తున్నారని, నిరుపేదల బతుకుల్లో ఎన్టీఆర్ భరోసా పింఛన్లు భరోసాగా నిలుస్తున్నాయని, పేదల సంక్షేమం విషయంలో కూటమి ప్రభుత్వం చిత్త శుద్ధితో పని చేస్తుందని కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం పేర్కొన్నారు. మంత్రి సుభాష్ ఆదేశాలు మేరకు శనివారం ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. కాజులూరు మండలం లోని కోలంక, కుయ్యేరు గ్రామాలలోను , కె. గంగవరం మండలంలోని బాలాంత్రం, పేకేరులో జరిగిన పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో అధికారులు,కూటమి పార్టీ నాయకులు, సచివాలయ సిబ్బందితో కలిసి పింఛన్లు అందజేశారు. ఈ సందర్భంగా వాసంశెట్టి సత్యం మాట్లాడతూ రాష్ట్రంలో 62 లక్షల 95 వేల మందికి రూ.32,520 కోట్లు వెచ్చించి ఎన్టీఆర్ భరోసా పథకం కోసం కూటమి ప్రభుత్వం ఖర్చు చేస్తుందన్నారు. పూర్తిగా మంచానికే పరిమితమైన దివ్యాంగులకు రూ.15 వేలు పింఛను అందిస్తున్నామన్నారు. సూపర్ సిక్స్ హామీలన్నీ సంపూర్ణంగా అమలు చేసామన్నారు. స్త్రీ శక్తి పథకం, తల్లికి వందనం పథకం, అలాగే పేదల ఆకలి తీర్చడమే లక్ష్యంగా జగన్ రద్దు చేసిన 210 అన్నా క్యాంటీన్ లను పునరుద్ధరించి కేవలం 5 రూపాయలతో 2.5 లక్షల మంది పేదల ఆకలి తీర్చుతున్నామన్నారు. జీఎస్టీ రేట్లు భారీగా తగ్గించి ప్రజలకు మేలు జరిగేలా చేసామన్నారు. గత ప్రభుత్వం రైతులకు బకాయిలు పెట్టిన ధాన్యం డబ్బు రూ.1674 కోట్లు విడుదల చేసి 85 వేల మంది రైతులకు లబ్ది కలిగించామన్నారు. అన్నదాత సుఖీభవ పథకం కింద సుమారు 46 లక్షల 85 వేల మంది రైతులకు లబ్ధి చేకూర్చా మన్నారు. అలాగే ఆటో డ్రైవర్ ల సేవలో పథకం కూడా అమలు చేసాం అన్నారు. అన్ని వర్గాల ప్రజలు సుఖ సంతోషాలతో జీవించేలా కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. పెద్ద ఎత్తున సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్న అభివృద్ధిని జీర్ణించుకోలేని వైసిపి కూటమి ప్రభుత్వంపై విషప్రచారం చేస్తుందని అన్నారు. ఆ విష ప్రచారాన్ని తిప్పి కొట్టాలని కూటమి పార్టీ శ్రేణులకు సత్యం పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన ఇంచార్జ్ పోలిశెట్టి చంద్రశేఖర్, ఏ ఎమ్ సి చైర్మన్ అక్కల రిశ్వంత్ రాయ్, కాజులూరు మండల టీడీపీ అధ్యక్షులు చవ్వాకుల నారాయణ మూర్తి ( డాక్టర్ బాబు ) , కె గంగవరం మండలం టీడీపీ అధ్యక్షులు మేడిశెట్టి రవి కుమార్, స్వచ్ఛ భారత్ డైరెక్టర్ సలాది రమేష్, కూటమి పార్టీ నాయకులు, ఆయా పంచాయతీల సర్పంచ్ లు , సెక్రటరీలు, సచివాలయ సిబ్బంది, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## 3న కలెక్టరేట్ వద్ద కౌలురైతుల ధర్నా



పెదనందిపాడు నవంబర్ 1పల్నాటి సాక్షి : కౌలురైతులకు అన్నదాత సుఖీభవ పథకం కింద రూ.20 వేల పెట్టుబడి సాయాన్ని సత్వరమే జమ చేయాలని, నూతన కౌలు చట్టాన్ని తేవాలని కోరుతూ కలెక్టరేట్ వద్ద 3న జరిగే ధర్నాను జయప్రదం చేయాలని ఏపీ కౌలు రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి పాశం రామారావు పిలుపునిచ్చారు. ఈ మేరకు కరపత్రాలను స్థానిక తేళ్ల నారాయణ విజ్ఞాన కేంద్రంలో శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రామారావు మాట్లాడుతూ భూయజమాని సంతకం ఉంటేనే గత ప్రభుత్వం కౌలు గుర్తింపు కార్డు ఇచ్చిందని, కార్డులు వచ్చిన వారికే రైతు భరోసా ఇచ్చిందని, అయితే ఓసీ కౌల్దార్లను మాత్రం ఇందులో మినహాయించిందని అన్నారు. అప్పుడు ప్రతిపక్షంలో ఉన్న కూటమి దీన్ని విమర్శించిందని, తాము అధికారంలోకి వస్తే కౌలు రైతులను ఆదుకొనేలా కొత్త చట్టం తెస్తామని, ప్రతి కౌలు రైతుకు అన్నదాత సుఖీభవ ఇస్తామని ప్రకటించిందని గుర్తు చేశారు. అధికారంలోకి వచ్చిన తర్వాత ముసాయిదా చట్టాన్ని తయారుచేసి వివిధ ప్రాంతాల్లో రైతు సంఘాలు, సంస్థల అభిప్రాయాలను తెలుసుకున్నారని, వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెంనాయుడు శాసనసభలో ప్రత్యేకంగా పాత చట్టాన్ని రద్దు చేస్తున్నట్లు, కౌలు రైతులందరికీ అన్నదాత సుఖీభవ ఇస్తున్నట్టు ప్రకటించారని, అయితే ముసాయిదాను అసెంబ్లీలో చట్టం చేయకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని విమర్శించారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత అన్ని పంటలకు మద్దతు ధరలు పడిపోయాయని, విత్తనాలు, పురుగు మందుల ధరలు విపరీతంగా పెరిగాయని, తగినన్ని ఎరువులు అందుబాటులో లేవని అన్నారు. పెట్టుబడిలు పెరగడం, పంటలకు మద్దతు ధరల్లేకపోవడం వల్ల ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 300 మందికి పైగా కౌలు రైతులు ఆత్మహత్య చేసుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వీటిని ప్రభుత్వం గుర్తించి కౌల్దార్లను ఆదుకోవాలని కోరారు. వాస్తవ సాగుదార్లయిన కౌలురైతులకు పంట రుణాలివ్వడం లేదని అన్నారు. గూగుల్ సంస్థకి రూ.22 వేల కోట్ల సబ్సిడీ ఇచ్చారని, పెద్ద పెద్ద కార్పొరేట్ కంపెనీలకు రుణాలు మాఫీ చేశారని, కౌలు రైతులకు అన్నదాత సుఖీభవ ఇంతవరకు ఇవ్వలేదని విమర్శించారు. ఈ నేపథ్యంలో జరిగే ధర్నాకు కౌల్దార్లంతా తరలిరావాలన్నారు. కార్యక్రమంలో రైతుసంఘం నాయకులు కె.వెంకటశివరావు, ఎం.వెంకటేశ్వర్లు, డి.రమేష్‌బాబు, కె.చంద్రరావు, పి.శేషగిరిరావు పాల్గొన్నారు.

## చంద్రవంక ధాటికి కొట్టుకుపోయిన చప్టాలు



మాచర్ల :నవంబర్ 1పల్నాటి సాక్షి : మాచర్ల పట్టణం గుండా ప్రవహించే చంద్రవంక వాగు ఉధృతికి లోలెవల్ చప్టాలు కొట్టుకుపోయాయి. మొంథా తుఫాన్ కారణంగా మాచర్ల పరిసర ప్రాంతాల్లో భారీ వర్షాలకు చంద్రవంక వాగు పొంగిపొర్లింది. పట్టణం నండి జమ్మలమడకకు, అజాద్ నగర్‌కు వెళ్లే దారిలో చంద్రవంక వాగుపై రెండు లోలెవల్ చప్టాలు వాగు ఉధృతికి కొట్టుకుపోయాయి. అజాద్ నగర్‌కు వెళ్లే దారిలో చప్టాకొట్టుకుపోవటం వలన ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వినాయకునిగుట్ట, అజాద్‌నగర్ ప్రజలు పట్టణంలోకి వచ్చేందుకు ఎంతో ఉపయోగకరమైన చప్టా కొట్టుకుపోవటం వలన అవస్థలు పడుతున్నారు. మాచర్ల నుండి జమ్మలమడక దారిలోని లోలెవల్ చప్టా కూడా తీవ్రంగా దెబ్బతింది. జమ్మలమడక, లింగాపురం, తమ్మకోట గ్రామాలకు ఈ దారి గుండానే వాహన రాకపోకలు సాగుతుంటాయి. ఈ చప్టాను తాత్కాలికంగా కొట్టుకుపోయిన దిమ్మెలను సరిచేసి తాత్కాలికంగా మరమ్మతులు చేశారు. కొట్టుకుపోయిన బ్రిడ్జిలను మున్సిపల్ చైర్మన్ షేక్ మదార్ సాహెబ్, కమిషనర్ వేణుబాబు పరిశీలించారు. భారీ వాహనాలు వస్తే ఇబ్బందని, వెంటనే ఈ రెండు లోలెవల్ చప్టాలను పెద్ద బ్రిడ్జిలుగా మార్చాలని ప్రజలు కోరుతున్నారు.

## పది' ఫలితాల్లో ఉత్తీర్ణత శాతం పెంచాలి



నవంబర్ 1పల్నాటి సాక్షి :ఏలూరు సిటీ జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ ఘంటా పద్మశ్రీ ప్రసాద్ క్యాంపు కార్యాలయంలో పశ్చిమ గోదావరి జిల్లా విద్యాశాఖాధికారి నారాయణతో సమావేశం నిర్వహించారు. ఈ విద్యా సంవత్సరంలో పదో తరగతి విద్యార్థుల కోసం రూపొందించిన వంద రోజుల కార్యాచరణ ప్రణాళికపై ఇరువురు విశదంగా చర్చించారు. గత సంవత్సరం జిల్లా ఉతీర్తత 16 శాతం మాత్రమే ఉన్న విషయాన్ని ప్రస్తావిస్తూ, ఈ విద్యా సంవత్సరం దాన్ని గణనీయంగా పెంచేందుకు పాఠశాలల్లో బోధన నాణ్యత, పునర్విమర్శ తరగతులు, ప్రత్యేక పాఠాలు, మానిటరింగ్ వ్యవస్థ, తల్లిదండ్రుల సమావేశాలు వంటి చర్యలను విస్తృతంగా అమలు చేయాలని ఛైర్‌పర్సన్ సూచించారు. ఈ సంవత్సరం తొమ్మిదో తరగతి పిల్లలకు పదో తరగతి ఓరియంటేషన్ ప్రోగ్రాం నిర్వహిస్తున్నామని, అదేవిధంగా ఈ నెల 26వ తేదీన విద్యార్థుల అవగాహన కోసం మోక్ పార్లమెంట్ నిర్వహణ వంటి అంశాలపై పాఠశాల స్థాయిలో పోటీలు నిర్వహిస్తున్నామని చెప్పారు.

# పర్చూరు వైసీపీ కార్యాలయంలో గాదె మధుసూదన్ రెడ్డి కార్యకర్తలతో సమావేశం..

## నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి..



పర్చూరు పల్నాటిసాక్షి నవంబర్ 1: పర్చూరు నియోజకవర్గంలో తుఫాన్ ప్రభావంతో ఏర్పడిన ముంపు పరిస్థితులపై పర్చూరు వై.ఎస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో నియోజకవర్గ సమన్వయకర్త మరియు రాష్ట్ర కార్యదర్శి గాదె మధుసూదన్ రెడ్డి పాల్గొన్నారు. సమావేశంలో అయన మాట్లాడుతూ మోంథా తుఫాను కారణంగా ముంపుకు గురైన పంట పొలాలలో నీటిని బయటకు పంపేందుకు ఇరిగేషన్, డ్రైనేజి శాఖాధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు. పర్చూరు హెడ్క్వార్టర్స్‌లో ఇంకా వర్షపు నీరు నిలిచిపోయి ప్రజా జీవనం స్తంభించిన పరిస్థితి ఉందని పేర్కొన్నారు. ఆ నీటిని తక్షణమే తొలగించి ప్రజల జీవనాన్ని సాధారణ స్థితికి తెచ్చేలా అధికారులు చర్యలు చేపట్టాలని సూచించారు. కారంచేడు మండలం పరిధిలో సుమారు 10,000 ఎకరాల వరి పంటలు నీటమునిగిపోయి రైతులు భారీ నష్టాన్ని చవిచూశారని తెలిపారు. పంట పొలాల నుండి నీటిని తొలగించి రైతులు తిరిగి సాగు చేసుకునేలా సహాయం అందించాలన్నారు. ఇంకొల్లు ప్రాంతంలో మొక్కజొన్న, ప్రత్తి, మిరప తదితర పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయని, ఆ రైతులకు తక్షణ నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో పర్చూరు మండల కన్వీనర్ కఠారి అప్పారావు, ఇంకొల్లు మండల కన్వీనర్ చిన్ని పూర్ణరావు, రాష్ట్ర యూత్ వింగ్ సెక్రటరీ ఉప్పలపాటి అనీల్, జిల్లా ఆర్గనైజేషన్ సెక్రటరీ కోట శ్రీను, జిల్లా ఆర్గనైజేషన్ సభ్యుడు పాలేరు వీరయ్య, నియోజకవర్గ ప్రచార అధ్యక్షులు దాసరి వెంకట్రావు, రాష్ట్ర సోషల్ మీడియా జాయింట్ వింగ్ సెక్రటరీ బట్టు అనీల్, నియోజకవర్గ సోషల్ మీడియా అధ్యక్షులు కుమ్మరి చందు, కారంచేడు మండల సర్పంచుల సంఘం అధ్యక్షులు కొర్రపాటి అనీల్, అలాగే కొమ్మర శ్రీను, తిరుపతి వెంకట విష్ణు, పోలరాజు, సత్యనారాయణ, అహ్మద్, యార్లగడ్డ శ్రీకాంత్, గోగినేని సతీష్, ఆంజనేయులు, కోటేశ్వరరావు, సుబ్బారెడ్డి, దండా చౌదరి, కోటయ్య, మల్లా శ్రీను, రవి, రమేష్, శ్రీహరి, కోటి, శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

# సి,యం, క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే కొండయ్యకు ఘన సత్కారం.




చీరాల పల్నాటిసాక్షి నవంబర్ 1: మొంథా తుఫాను ప్రభావ సమయంలో చీరాల నియోజకవర్గంలో ఎటువంటి ప్రాణ నష్టం జరగకుండా అప్రతిహతంగా సేవలందించిన చీరాల నియోజకవర్గ శాసనసభ్యులు మద్దులూరి మాలకొండయ్య కు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శనివారం సి,యం, క్యాంపు కార్యాలయంలో ప్రత్యేకంగా అభినందించి, అభినందన పురస్కారం అందజేశారు. మండలాల వారీగా ప్రజలను ముందుగానే సురక్షిత ప్రాంతాలకు తరలించడం, రెస్క్యూ మరియు రిలీఫ్ కార్యక్రమాల్లో తన బృందాన్ని సమర్థంగా నడిపించడం వంటి అత్యుత్తమ సేవలను గుర్తించి ఈ గౌరవాన్ని ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ ప్రజల ప్రాణ రక్షణలోఎమ్మెల్యే కొండయ్య కృషి రాష్ట్రానికి ఆదర్శంమనీ ప్రజా సేవలో ఇలాంటి అంకితభావం అవసరం, అని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రులు, ఎమ్మెల్యేలు, పాల్గొన్నారు.

# చీరాల వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వలివేటి మురళీకి ఘన సత్కారం..



చీరాల పల్నాటిసాక్షినవంబర్ 1: చీరాల ఎన్. ఆర్. %డ% పి. ఎం హైస్కూల్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం మా వాకింగ్ సభ్యుడు, గీతా సంస్థ అధినేత వలివేటి మురళీ ఘనంగా సత్కరించారు. వలివేటి మురళీ మాట్లాడుతూ గత మూడు సంవత్సరాలుగా దేశానికి ఉపయోగపడే విధంగా 12వ తరగతి లోపు విద్యార్థులను యంగ్ సైంటిస్ట్‌లుగా తీర్చిదిద్దే కార్యక్రమం కొనసాగుతోంది అన్నారు. ఇటీవల న్యూఢిల్లీ లోని డీఎన్ వి ఎమ్ స్కూల్ ఆడిటోరియంలో 300 మంది విద్యార్థుల సమక్షంలో, 16 మంది ముఖ్య అతిథులు పాల్గొన్న కార్యక్రమంలో 1,30,000 ఖర్చుతో 25 మంది విజేతలకు ఆవిష్కార్ అవార్డులు, నగదు బహుమతులు, సర్టిఫికెట్లు మరియు ట్రోఫీలు అందజేశారు. నాలుగు నెలల పాటు దేశవ్యాప్తంగా 25 రాష్ట్రాల నుండి వచ్చిన 1001 ప్రాజెక్టులలో 11 రాష్ట్రాలకు చెందిన 49 మంది వాలంటీర్లు కఠినంగా పరిశీలన జరిపారు. అందులో 100 ఆవిష్కరణలను గుర్తించి, 25 మంది విద్యార్థులను విజేతలుగా ఎంపిక చేశారు. అలాగే యంగ్ సైంటిస్ట్ ఇండియా పత్రిక చీరాల నుండి వెలువడుతుందని మురళీ తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలుదాసు రామకృష్ణ, చారగుళ్ళ గురుప్రసాద్, నారాయణమూర్తి, స్వామి, శివాంజనేయప్రసాద్, నాగవీరభద్రాచారి, చలపతి, నారాయణ, మధు, రమేష్, నారాయణరావు, సుబ్బారావు, రవి మరియు వాకింగ్ సభ్యులు పాల్గొన్నారు.

# చీరాలలో ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు..



చీరాల పల్నాటిసాక్షినవంబర్ 1: చీరాల తెలుగుదేశం పార్టీ నాయకులు గజవల్లి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో శనివారం ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా గజవల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్రం ఏర్పాటు కోసం అమరణ నిరాహార దీక్ష చేసి ప్రాణాలు అర్పించారు. అంతటి మహాపురుషుడు అమరజీవి పొట్టి శ్రీరాములు అని కొనియాడారు. ఆంధ్ర రాష్ట్రం కోసం ఆయన చేసిన సేవలు మరువ లేనివి అని తెలిపారు. ప్రతి ఒక్కరు ఆయన ఆశయాలను కొనసాగించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ తుపాకుల రవిబాబు, ఏ జగదీష్, గూడూరు శివరాం ప్రసాద్, సాయి తదితరులు పాల్గొన్నారు.

### లాల్వా డ్రైన్ పై తాత్కాలిక

# రహదారి నిర్మాణ పనులు వేగవంతం

### ఎమ్మెల్యే డా,,కామినేని శ్రీనివాస్







కైకలూరు ౦ పల్నాటిసాక్షి ప్రతినిధి : ఈ రోజు ఆంధ్రప్రదేశ్ గవర్నమెంట్ అస్యూరెన్స్ కమిటీ చైర్మన్, కైకలూరు నియోజకవర్గ శాసనసభ్యులు డా. కామినేని శ్రీనివాస్ ఏలూరు జిల్లా కైకలూరు నియోజకవర్గ%శీ% కలిదిండి మండలం కలిదిండిలో ఇటీవల లాల్వా డ్రైన్ పై ఉన్న రహదారి ఇటీవల డ్రైన్ నీటి ప్రవాహానికి కొట్టుకుపోగా అధికారులు ప్రయాణికుల రాకపోకలకు ఆటంకం కలగకుండా ఏర్పాటు చేస్తున్న ప్రత్యమ్నాయ రహదారి నిర్మాణ పనులు అధికారులతో మరియు నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ నాయకులు, ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కోరుకొల్లులో జెసిపి సాయంతో వర్షపు నీటిని బయటికి పంపుతున్న సర్పంచ్,అధికారులు



కైకలూరు ౦ పల్నాటి సాక్షి ప్రతినిధి: ఏలూరు జిల్లా కైకలూరు నియోజకవర్గం కలిదిండి మండల పరిధిలోని కోరుకొల్లు గ్రామంలో తుఫాను ప్రభావితంతో కురిసిన భారీ వర్షాలకు గ్రామంలో ఉన్న సిసి రోడ్లు డొంకలు నీటితో ముంపుకు గురి అయ్యాయి ఈ ప్రభావంతో గ్రామంలో ఉన్న ప్రజలు ఆసౌకర్యాలకు గురయ్యారు ప్రజల యొక్క సౌకర్యార్థం ఇబ్బందిగా మారడంతో గత రెండు మూడు రోజులుగా కోరుకొల్లు గ్రామంలో స్థానిక సర్పంచ్ బట్టు లీలా కనకదుర్గ అధికారులతో కలిసి జెసిపి సహాయంతో నీటిని మళ్ళించారు తుఫాను ప్రభావంతో వీచిన గాలులకు గొల్లగూడెం బొబ్బిలి గూడెం పరిసర ప్రాంతాలలో చెట్లు ఇళ్లపై పడటంతో కైకలూరు కలిదిండి రిస్క్ టీం తో కలిసి ఇళ్లపై పడిన చెట్లను తొలగించారు

# కార్తీక మాసం ఏకాదశి పర్వదినమున

### - మహా అన్నదాన కార్యక్రమమునకు సహకరించిన

### - వారు యేచూరి. మల్లికార్జున రావు ధర్మపత్ని పద్మావతి






కారంపూడి / పల్నాటి సాక్షి: ప్రతి శనివారం శ్రీ వాసవి సేవ అన్నప్రసాద కమిటీ పర్యవేక్షణలో పల్నాడు జిల్లా కారంపూడి పట్టణంలోని గాంధీ బొమ్మ సెంటర్లో గల శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయం వద్ద శ్రీ వాసవి సేవ అన్న ప్రసాద కమిటీ పర్యవేక్షణలో ప్రతి శనివారం అన్నదాన కార్యక్రమం నిర్వహించే భాగంలో ఈ వారం దాతలుగా నరమాలపాడు వాస్తవ్యులు యేచూరి మల్లికార్జునరావు ధర్మపత్ని పద్మావతి, కుమార్తె ప్రవల్లిక, కుమారుడు వెంకట కృష్ణ సాయి, కుటుంబ సభ్యులు కలిసి మహా అన్నప్రసాద భోజనాలు పంపిణీ చేశారు, ఈ నారాయణ సేవా కార్యక్రమంలో అన్న ప్రసాద కమిటీ ఫౌండర్ భవిరిశెట్టి రామారావు, కమిటీ సభ్యులు వెచ్చ వాసు, చిన్ని లవ కుమార్, అన్నప్రసాద మహిళా కమిటీ సభ్యులు చిన్ని లక్ష్మి, గుండా మహేశ్వరి, చిన్ని అనంతలక్ష్మి, చింతా సుశీల, పల్లా పద్మ, సముద్రాల పద్మ, చింతల శారద, యక్కల రమాదేవి, సూరే ధనలక్ష్మి, బచ్చు కోటేశ్వరి, వుటుకూరి వెంకాయమ్మ తదితరులు ఈ నారాయణ సేవా కార్యక్రమంలో పాల్గొన్నారు

# వాసవి జాగృతి క్లబ్ పర్యవేక్షణలో ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు





కారంపూడి /పల్నాటి సాక్షి: పల్నాడు జిల్లా కారంపూడి పట్టణంలోని గాంధీ బొమ్మ సెంటర్లో శ్రీ వాసవి జాగృతి క్లబ్ ఆధ్వర్యంలో ఆంధ్రరాష్ట్ర అవతరణ దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. వారు మాట్లాడుతూ 1953 అక్టోబర్ 1న, మద్రాసు రాష్ట్రం నుండి తెలుగు మాట్లాడే 11 జిల్లాలను వేరు చేసి కర్నూలు రాజధానిగా ఆంధ్ర రాష్ట్రం ఆ తర్వాత, 1956 నవంబర్ 1న, హైదరాబాద్ రాష్ట్రంలోని తెలంగాణ ప్రాంతాన్ని ఇందులో విలీనం చేసి, హైదరాబాద్‌ను రాజధానిగా చేసుకొని ఆంధ్రప్రదేశ్ ఏర్పడింది. ఈ రెండు ముఖ్యమైన తేదీలు ఒక ప్రత్యేక రాష్ట్రం ఏర్పడటానికి దారితీసిన చారిత్రక ఘట్టమని ఆంధ్ర రాష్ట్ర అవతరణ పొట్టి శ్రీరాములు త్యాగ ఫలితం అని ఇంటర్నేషనల్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ భవిరిశెట్టి. రామారావు అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీవాసవి జాగృతి క్లబ్ గౌరవాధ్యక్షులు మద్దు. హనుమంతరావు, వెచ్చ వాసు, ఆర్యవైశ్య సంఘ నాయకులు వెచ్చ వరలక్ష్మణరావు, గుండా సుబ్బారావు, భవనారి రమేష్, బచ్చు వెంకట్, కరెంట్ ఆఫీసు సాంబయ్య, తదితరులు పాల్గొన్నారు.

## వేమవరప్పాడు లో తుఫాన్ పునరావాస కేంద్రాన్ని సందర్శించిన టిడిపి నాయకులు బోయిన గోవర్ధన్



కైకలూరు ౧ పల్నాటిసాక్షి ప్రతినిధి: మొంథా తుఫాన్ ప్రభావం దృష్ట్యా కైకలూరు నియోజకవర్గం కైకలూరు మండలం వేమవరప్పాడు గ్రామం ప్రభుత్వ ఉన్నత పాఠశాల నందు ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాన్ని సందర్శించి వారికి భోజనాలు ఏర్పాటు చేసిన కైకలూరు నియోజకవర్గం టీడీపీ నాయకులు శ్రీ బోయిన గోవర్ధన్ అక్కడ తాత్కాలికంగా ఉంటున్న ప్రజలతో మాట్లాడి వారి సమస్యలు, అవసరాలు తెలుసుకుని వారికి ధైర్యం చెప్పారు. పునరావాస కేంద్రంలో ఏర్పాటు చేసిన భోజన, నీటి, వైద్య సదుపాయాలను సమీక్షించారు మొంథా తుఫాన్ ప్రభావం పూర్తిగా తగ్గేంత వరకూ ప్రభుత్వం ప్రజలకు అండగా ఉంటుందని, తుఫాన్ ప్రభావం తగ్గిన తర్వాత ఇంటికి వెళ్లాలని బోయిన గోవర్ధన్ సూచించారు.ఈ కార్యక్రమం లో పాల్గొన్న వేమవరప్పాడు నీటి సంఘమ్ ప్రెసిడెంట్ బోడావుల వసంత రావు ఎన్డీఏ నాయకులు మరియు వి ఆర్ ఓ సచివాలయం సిబ్బందివైద్య సిబ్బంది తదితరులులి


## షిఫ్ట్ ఆపరేటర్ సాంబయ్య కుటుంబానికి
# ఎమ్మెల్యే ఆదిమూలం పరామర్శ
### - మట్టి ఖర్చులకు రూ.10 వేలు ఆర్థిక సాయం



పల్నాటి సాక్షి / సూళ్లూరుపేట డివిజన్ ఇంచార్జ్ : విద్యుత్ షాక్ తో హఠాన్మరణం చెందిన బుచ్చినాయుడు కండ్రిగ మండలం నీర్పకోట షిఫ్ట్ ఆపరేటర్ సాంబయ్య కుటుంబాన్ని ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం శనివారం పరామర్శించారు.బుచ్చినాయుడు కండ్రిగ విద్యుత్ శాఖ షిఫ్ట్ ఆపరేటర్ సాంబయ్య శుక్రవారం విధి నిర్వహణలో ఉంటూ కరెంట్ షాక్ తో మరణించారు.సమాచారం అందుకున్న ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం శనివారం ఉదయం శ్రీ కాళహస్తి ఏరియా ఆసుపత్రికి చేరుకొని సాంబయ్య భౌతిక కాయానికి త్వరగా పోస్టు మార్టం నిర్వహించి బంధువులకు అప్పగించే విధంగా చర్యలు చేపట్టారు.అనంతరం సాంబయ్య కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే రూ.10 వేలు మట్టి ఖర్చులకు ఆర్థిక సాయం అందించి, విద్యుత్ శాఖ సీఎండీ శివశంకర్ టి మాట్లాడి ప్రభుత్వం ద్వారా అన్నీ విధాలుగా ఆదుకుంటామని బరోసా కల్పించారు. సాంబయ్య కుటుంబానికి ఎమ్మెల్యే ఆదిమూలం ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు.

## టపా ఇండ్లు కేంద్రంగా
# డీజిల్ దందా





పల్నాటి సాక్షి / దొరవారి సత్రం ప్రతినిధి : తిరుపతి జిల్లా దొరవారిసత్రం మండలం టపాయిండ్లు దగ్గర కేంద్రంగా మారింది సూళ్లూరుపేట టోల్ ప్లాజా దగ్గర ఉన్న ఈ గ్రామంలో జాతీయ రహదారి కి రెండు వైపులా ఇల్లు ఉన్నాయి ఇల్లు దగ్గర దుకాణాలు ఏర్పాటు చేసి లారీలు నుంచి అతి తక్కువ ధరకు డీజిల్ కొనుగోలు చేసికొని విక్రయిస్తున్నారు ఎలా దీన్ని పదిమంది వ్యాపారంగా మార్చుకున్నట్లు తెలుస్తున్నది వేలాది లీటర్లు డీజిల్ నిల్వచేసి ఉ ంచుతున్నారు గత రెండు మూడు సంవత్సరాల నుంచి వ్యాపారాలు చేస్తున్నారు తమ దుకాణం వద్ద డీజిల్ కొనుగోలుకు ఒక సంకేతంగా వాటర్ క్యాన్లను డీజిల్ క్యానుల్ ను హైవే రోడ్డు పక్కన వారి వారి దుకాణాల వద్ద వేలాడి కడుతున్నారు వీటిని చూసి ఆ లారీ డ్రైవర్లు ఆ దుకాణాల వద్ద ఆపి ఒక లీటర్ డీజిల్ ను రూపాయలు 60 లెక్కన అమ్మేస్తున్నారు వచ్చిన కాడికి లాభం అనుకుని ఇలా తమ యజమానులను డ్రైవర్లు మోసం చేస్తున్నారు ఈ డీజలను కొనే దుకాణదారులు స్థానికంగా ట్రాక్టర్ యజమానులకు ఇతర వాహనాలకు వీరు ఒక లీటరు రూపాయలు 90 లెక్కన అమ్ముతున్నారు ఒక ఇద్దరు దుకాణాలు అయితే మాత్రం ఎక్కువగా నిల్వ చేసి ఒక్కొక్క లారీ నుంచి సుమారు 40 లీటర్ల నుండి 100 లీటర్ల వరకు తీస్తున్నారు లారీ డ్రైవర్ ని అడగక ఎందుకు మీరు మీ యజమానులను మోసం చేస్తున్నారు అడిగితే వారికి ముందు ఈ దుకాణం వ్యాపారస్తులు అడిగిన వారిపై తిరగబడుతున్నారు మీరు ఏం చేసుకుంటారు చేసుకోండి అని దుకాణం వారు బెదిరిస్తున్నారు రోడ్డు పక్కన ఉన్న దుకాణాలు ఎక్కువగా చాలా రేగుతున్నాయి మరి ఈ దుకాణాలు పట్ట పోగులే లారీలనుంచి డీజల్ ను తీస్తున్నారు మరి ఈ దుకాణాలు వారు వారు మాత్రం మీరు కేసు పెట్టుకోండి మీరు ఏ పేపర్ కైనా వేసుకోండి మమ్మల్ని ఎవరు ఏమి చేయలేరు మేము చేసేది ఇంతే అనే తీరుగా వారు మాట్లాడుతున్నారు ఈ విధంగా చేస్తుంటే దీనికి సంబంధించిన అధికారులు ఎక్కడ వారు మాత్రం ధైర్యంగా మేము మామూలు కదుతున్నాం అనే సంబోధిస్తున్నారు ఈ మామూలు ఎక్కడ చెందుతున్నాయి ఎవరికి వెళుతున్నాయి ఈ లారీ నెంబర్ %ూౖా 35 ౧% 4133 కాబట్టి దీనికి సంబంధించిన అధికారులను స్పందించవలసిందిగా కోరుచున్నాము

## వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అనుబంద విభాగలకు ఎన్నికైన పలువురు కి శుభాకాంక్షలు తెలియజేసిన దేవినేని అవినాష్, మొండితోక జగన్మోహనరావు, తన్నీరు నాగేశ్వరరావు



ఎన్టీఆర్ జిల్లా బీసీ సెల్ కార్యదర్శిగా మొండెం వెంకటేశ్వర్లు..
ఎన్టీఆర్ జిల్లా ఎస్సీ సెల్ కార్యదర్శిగా గుంటి అనిల్..ఎన్టీఆర్ జిల్లా జిల్లా లీగల్ సెల్ కార్యదర్శిగా కట్ట కిరణ్..

మాగల్లు//ఎన్టీఆర్ జిల్లా బ్యూరో పల్నాటి సాక్షి: ఈ రోజు జగ్గయ్యపేట నియోజకవర్గం నందిగామ మండలం మాగల్లు గ్రామం జిల్లా పంచాయతీరాజ్ విభాగ అధ్యక్షులు కొమ్మినేని రవిశంకర్ నివాసం నందు ఎన్టీఆర్ జిల్లా వైఎస్ఆర్ సీపీ అధ్యక్షులు దేవినేని అవినాష్ నందిగామ నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు జగన్మోహనరావు జగ్గయ్యపేట నియోజకవర్గ వైఎస్ఆర్ సీపీ ఇన్ ఛార్జ్ తన్నీరు నాగేశ్వరరావు తో కలిసి నూతనంగా నియమితులైన వారిని శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేసిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు దేవినేని అవినాష్

# వైద్య విద్యార్థులను మోసం చేస్తున్న కూటమి ప్రభుత్వం
## మాజీ ఎమ్మెల్యే సంజీవయ్య





పల్నాటి సాక్షి / సూళ్లూరుపేట డివిజన్ ఇంచార్జ్ : మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా మాజీ సీఎం, వైయస్ఆర్సీపీ అధ్యక్షులు శ్రీ వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు... మాజీమంత్రి, ఉమ్మడి నెల్లూరు జిల్లా వైఎస్ఆర్సీపీ అధ్యక్షులు డాక్టర్ శ్రీ కాకాణి గోవర్ధన్ రెడ్డి సూచనలు మేరకు... ఓజిలి మండలంలోని, నాలుగు గ్రామం లో పార్టీ నాయకులతో కలిసి ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా రచ్చబండ కార్యక్రమం నిర్వహించి, కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైఎస్ఆర్సీపీ ఆధ్వర్యంలో చేపట్టిన కోటి సంతకాల సేకరణ ఆవశ్యకతను ప్రజలకు వివరిస్తూ వారి సంతకాలు సేకరిస్తున్న మాజీ సూళ్లూరుపేట ఎంఎల్ఏ, వైయస్సార్సీపీ సూళ్లూరుపేట నియోజకవర్గ సమన్వయకర్త కిలివేటి సంజీవయ్య పేదలకు మెరుగైన వైద్యం మరియు పేద విద్యార్థులకు ఉచిత వైద్యవిద్యను అందించాలనే సంకల్పంతో వైయస్ జగన్మోహన్ రెడ్డి వైయస్సార్సీపీ పాలనలో కేవలం రెండేళ్లలో 17 మెడికల్ కాలేజీల నిర్మాణం చేపట్టారన్నారు. అందులో 5 కాలేజీల్లో అడ్మిషన్లు కూడా ప్రారంభమయ్యాయని, మరో రెండు పూర్తి దశకు చేరుకున్నాయని తెలిపారు మిగిలిన 10 మెడికల్ కాలేజీలను కూటమి ప్రభుత్వం పూర్తి చేసి పేదలకు అందుబాటులోకి తీసుకురావాల్సింది పోయి, వాటిని ప్రైవేటుపరం చేసేందుకు పన్నుతున్న కుట్రలు అన్ని ఇన్ని కావన్నారు. పేదలంటే చంద్రబాబుకు ఎందుకంత చులకన అర్థం కావడం లేదన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో పూర్తి వైఫల్యం, ప్రభుత్వ మెడికల్ కాలేజీలను పూర్తిచేయడం నిర్లక్ష్యం వహిస్తున్నారని మండిపడ్డారు. తన అనుచరులకు ప్రభుత్వ మెడికల్ కాలేజీలను అప్పజెప్పి తద్వారా వేలకోట్లు దండుకోవాలని చూస్తున్న ద్రోహి చంద్రబాబు అని.. ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ప్రజా ఉద్యమం మొదలైందని, చంద్రబాబు నిర్ణయాన్ని మార్చుకోకపోతే ప్రజలకు బుద్ధి చెప్తారని హెచ్చరించారు. కోటి సంతకాల సేకరణ ఇప్పటికే చేపట్టడం జరిగిందని, వాటిని గవర్నర్ కు అందిస్తామని... అలాగే నవంబర్ 04వ తేదీన మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా పార్టీ నాయకులు, ప్రజలు, అనుబంద విభాగాలతో కలిసి ప్రజా ఉద్యమ కార్యక్రమం చేపట్టనున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఓజిలి మండల ప్రెసిడెంట్ పాదర్తి హరినాథ్ రెడ్డి, దేశి రెడ్డి మధు రెడ్డి, మధు రెడ్డి మరియు సర్పంచులు,వైయస్సార్ సీపీ నాయకులు, పార్టీ అనుబంధ విభాగాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు..

# మొంధా తుఫాన్ సమర్థవంతంగా ఎదుర్కొన్న ప్రభుత్వ అధికారులకు ధన్యవాదాలు
## బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు



బాపట్ల పల్నాటి సాక్షి, (నవంబర్ 1): మొందా తుఫాను ప్రభావంతో బాపట్ల ప్రాంతంలో పంట పొలాల రైతులను, నష్టపోయిన బాధితులను ఆదుకుంటామని, శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు అన్నారు. బాపట్ల ప్రాంతంలో ఎక్కడా కూడా ప్రాణ నష్టం జరగకుండా జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్, ఎస్పీ ఉమామహేశ్వర్ సారధ్యంలో అధికారులు ఎంతో సమయస్ఫూర్తితో వ్యవహరించి తుఫాను బీభత్సాన్ని సమర్థవంతంగా ఎదుర్కొన్నారని కొనియాడారు. తుఫానుతో తల్లడిల్లి పోయిన ప్రజానీకానికి కొండంత ధైర్యాన్ని ఇస్తూ జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ అనేక రాత్రులు జాగారం చేసి ఆదుకున్న సందర్భాలు కలెక్టర్ సమర్థతకు నిలువుటద్దంగా నిలిచాయని నరేంద్ర వర్మ అన్నారు. ప్రకృతి కన్నెర్ర చేస్తే ఎన్నో ఇబ్బందులకు గురయ్యే తీర ప్రాంత గ్రామాల ప్రజలకు జిల్లా అధికార యంత్రాంగం ఇచ్చిన భరోసాతో తుఫాను ముప్పు నుండి బయటపడ్డారని అన్నారు. బాపట్ల ప్రాంతంలోని తెలుగుదేశం పార్టీ, జనసేన బిజెపి పార్టీల కార్యకర్తలు నాయకులు ప్రజలకు నిరుపమాన సేవలు అందించడంలో ఒక వేదికగా నిలిచారని అన్నారు. ఇంత పెద్ద బీభత్సం బాపట్ల ప్రాంతాన్ని కుదిపేసిన ఎక్కడ కూడా ప్రాణ నష్టం జరగకుండా తీసుకున్న చర్యలు సమర్థతను చాటి చెప్పాయని నరేంద్ర వర్మ అన్నారు. బాపట్ల జిల్లా తుఫాను బీభత్సాన్ని ఎదురొడ్డి నిలబడి ఎదుర్కొన్న వైనం రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రశంసించేలా చేశాయని నరేంద్ర వర్మ అన్నారు. తుఫాను వల్ల నష్టపోయిన బాధితులకు అన్ని విధాల ఆదుకునేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని నరేంద్ర వర్మ చెప్పారు. బాపట్ల నియోజకవర్గంలో ఇప్పటికే వేలాదిమంది పునరావాస బాధితులకు ఆర్థిక సాయం నిత్యవసరాలు పంపిణీ చేయడం జరిగిందని వెల్లడించారు. నియోజకవర్గంలో నష్టపోయిన బాధితుల జాబితా సిద్ధం చేస్తున్నామని అన్నారు. పంట పొలాలు, ఉద్యాన పంటలు కోల్పోయిన రైతులకు ప్రభుత్వం సహకారాన్ని అందిస్తుందని తెలిపారు. ఏ ఒక్క రైతు కూడా ఇబ్బంది పడకూడదన్నది కూటమి ప్రభుత్వ ఏకైక లక్ష్యమని చెప్పారు. ప్రాణ నష్టం జరగకుండా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు సూచనలను బాపట్ల జిల్లా అధికార యంత్రాంగం నిరూపించి చూపించిందని నరేంద్ర వర్మ అన్నారు. కొన్ని ప్రాంతాల్లో పంటలు నష్టపోవడం, ఇళ్లు మునిగిపోవడం, మరికొన్ని వర్గాల ప్రజలు నష్టపోవటం వంటి సంఘటనలు కొంత ఆందోళన కలిగించినా మొత్తం మీద తుఫాను ప్రభావాన్ని అత్యంత ముందుచూపుతో జిల్లా అధికార యంత్రాంగం సమర్థవంతంగా ఎదుర్కొందని నరేంద్రవర్మ అన్నారు. ఈ విషయంలో పూర్తిస్థాయిలో సేవలు అందించిన జిల్లా అధికార యంత్రాంగానికి, ప్రజా ప్రతినిధులకు, కూటమి నాయకులు కార్యకర్తలకు, స్వచ్ఛంద సేవా సంస్థలకు, ప్రభుత్వ విభాగాల్లోని వివిధ శాఖలకు, పోలీసు, మెరైన్, రెవెన్యూ, పంచాయతీరాజ్, ఇరిగేషన్ శాఖ,వివిధ మహిళా సంఘాల నిర్వాహకులకు,గ్రామీణ నీటి సరఫరా,ఎస్ డి ఆర్ ఎఫ్, ఎన్ డి ఆర్ ఎఫ్, వైద్య ఆరోగ్యశాఖ, గ్రామపంచాయతీల సిబ్బంది, వివిధ ప్రాంతాల్లో సేవలు అందించిన పారిశుద్ధ్య కార్మికులకు, పునరావాస కేంద్రాలకు సహకారాన్ని అందించిన సిబ్బందికి,బాపట్ల పురపాలక సంఘ సిబ్బందికి, రెడ్ క్రాస్ కార్యకర్తలకు,పాత్రికేయ మిత్రులకు, ఆపద సమయంలో ఆదుకొని సేవలు అందించిన ప్రతి ఒక్కరికి ఈ సందర్భంగా ఎమ్మెల్యే నరేంద్ర వర్మ రాజు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

## పల్నాడు,గుంటూరు జిల్లాల్లో
# మెడికల్ షాపులపై కట్టుదిట్టమైన పర్యవేక్షణ అవసరం
### నేషనల్ ఫండమెంటల్ లీగల్ రైట్స్ వైస్ ప్రెసిడెంట్ ఏ. రాంబాబు,మానవ హక్కుల స్వచ్ఛంద సంస్థ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిర్రా రాజేష్ కుమార్



గుంటూరు పల్నాటిసాక్షి: గుంటూరు, పల్నాడుజిల్లాల్లోని మెడికల్ షాపులపై పర్యవేక్షణను మరింత బలపరచాలని మానవ హక్కుల సంస్థ ప్రతినిధులు విజ్ఞప్తి చేశారు. గుంటూరులోని ఔషధ నియంత్రణ సహాయ సంచాలక కార్యాలయంలో శనివారం అడిషనల్ డైరెక్టర్ డి. లక్ష్మణ్‌ను నేషనల్ ఫండమెంటల్ లీగల్ రైట్స్ వైస్ ప్రెసిడెంట్ ఏ. రాంబాబు, మానవ హక్కుల స్వచ్ఛంద సంస్థ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిర్రా రాజేష్ కుమార్ కలిసి మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా వారు పల్నాడు, గుంటూరు జిల్లాల్లో ప్రభుత్వం నిర్దేశించిన ప్రమాణాల ప్రకారం చాలా మెడికల్ షాపులు నడుస్తున్నప్పటికీ, కొందరు వ్యక్తులు వ్యక్తిగత విభేదాల కారణంగా తప్పుడు ఫిర్యాదులు చేస్తున్నారని పేర్కొన్నారు. ప్రజా ఆరోగ్య దృష్ట్యా అలాంటి ఫిర్యాదులపై పూర్తి విచారణ జరిపి, నిజం నిర్ధారించి చర్యలు తీసుకోవాలని కోరారు.అలాగే, మెడికల్ షాపులపై ప్రజల్లో నమ్మకం పెంచేందుకు అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. ప్రజల ఆరోగ్యం, భద్రతకు సంబంధించిన అంశం కావున ఔషధ నియంత్రణ శాఖ నిరంతర తనిఖీలు చేయాలని వారు ఉన్నత అధికారులకు తెలిపారు .

## కోనసీమ, కాకినాడ జిల్లాలకు సంబంధించి కౌమార దశ బాలికలకు ఆత్మరక్షణ విద్యా బోధన



కాకినాడ జిల్లా జగ్గంపేట నవంబర్ 1:పల్నాటి సాక్షి ప్రతినిధి ఆత్మరక్షణ శిక్షణ తరగతులు కోనసీమ, కాకినాడ జిల్లాల్లో ఇంచార్జ్ తాండ్రోతు వీర వెంకటరమణ ఆధ్వర్యంలో నవంబర్ ఒకటవ తేదీ శనివారం నుండి జగ్గంపేట గవర్నమెంట్ హై స్కూల్ హైస్కూల్ హెచ్ఎం రంగ ,పి.ఈ.టి.నాగమణి, రామవరం హెచ్ఎం కే నాగరాజుఎం రాఘవ్,
గొల్లగుంట హెచ్ఎం ధర్మరాజు, పి ఈ టి కరీముద్దీన్ కళ్యాణి జగ్గంపేట గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ రెండు జిల్లాల్లో స్కూల్స్ అన్నీ ట్రైనర్స్ు ఆత్మరక్షణ శిక్షణ తరగతులు చెప్పడానికి వెళ్లి ఉన్నారు. నవంబర్ 1 నుంచి డిసెంబర్ 31 వరకు సెల్ఫ్ డిఫెన్స్ క్లాసెస్ జరుగును ఆడపిల్లలకు ఆత్మ రక్షణకు ప్రభుత్వం ఆడపిల్లలకి నేర్పించడం కోసం సర్వ శిక్ష అభియాన్ ద్వారా జరుగుచున్నది. ఆడపిల్లలు ఇప్పుడు జరుగుతున్న
ఆడపిల్లల మీద జరుగుతున్న వివిధ రకాలైన లైంగిక దాడులు, భౌతిక దాడులు తగ్గించడం కోసం ఆడపిల్లలు నేర్చుకొని ఎవరినైనా తిరుగు దాడి చేయడానికి తిరిగి తప్పించుకోవడానికి నేర్పడం జరుగుతుంది. ప్రభుత్వంరాష్ట్రమంతా ఆత్మరక్షణ శిక్షణ తరగతులు నిర్వహిస్తుందని కోచ్ టీవీ వి రమణ తెలియజేశారు.



# భవన నిర్మాణ సంక్షేమ బోర్డు పథకాలను పునరుద్ధరించాలి రెండవ జిల్లా మహాసభ డిమాండ్

## కార్మికుల సమస్యలు పరిష్కరిస్తామని జ్యోతుల నవీన్ హామీ



కాకినాడ జిల్లా జగ్గంపేట నవంబర్ 1: పల్నాటి సాక్షి ప్రతినిధి: స్థానిక గోకవరం రోడ్డులోని కాపు కల్యాణ మండపం: ఏపీ బిల్డింగ్ అండ్ అదర్ కన్ స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ కాకినాడ జిల్లా రెండవ మహాసభలు జగ్గంపేట కాపు కళ్యాణ మండపం నందు శ్రీ వినాయక రావులమ్మ తల్లి తాపీ మేస్త్రీల సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షులు బోరా సత్తిబాబు జెండా ఆవిష్కరించి ప్రారంభించారు. అనంతరం సిఐటియు జిల్లా అధ్యక్షులు దువ్వ శేషాబాబ్జి సీతారాం ఏచూరి చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. శ్రీ వినాయక రావులమ్మ తల్లి సంఘం అధ్యక్షులు కొలిసత్తిబాబు మహాసభ అధ్యక్ష వర్గాన్ని ఆహ్వానించారు. అనంతరం తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు శ్రీ జ్యోతుల నవీన్ మహాసభల ప్రాంగణాన్ని సందర్శించి కూటమి ప్రభుత్వం భవన నిర్మాణ కార్మికులకు అండగా ఉంటుందని, మీ డిమాండ్లు రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తానని తెలియజేశారు. అనంతరం సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రొంగల ఈశ్వర్రావు గత మూడు ఏళ్లలో జరిగిన కార్యక్రమాల వివరాలను మహాసభ ప్రతినిధుల ముందు ప్రవేశపెట్టగా సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదించారు. ఈ మహాసభ జయప్రదానికి హాలు, భోజనాలు ఏర్పాటు చేసిన జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ గారికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. అలాగే సహకరించిన జగ్గంపేట ప్రజానీకానికి, నాయకులకు, వ్యాపారస్తులకు శ్రీ రావులమ్మ తల్లి తాపీ మేస్త్రీల సంక్షేమ సంఘం కమిటీ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. సంక్షేమ బోర్డు పథకాలను పునరుద్ధరించాలని కోరుతూ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు నవంబర్ 20వ తేదీన కాకినాడ కలెక్టరేట్ వద్ద భారీ జన సమీకరణతో ధర్నా నిర్వహించాలని పాల్గొన్న కార్మిక సంఘాల నాయకత్వానికి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు బోర సత్తిబాబు, ముకుంద దుర్గారావు, గంగుమళ్ల శ్రీను, కడితి గణపతి, కంది సతీష్, కర్రీ బాబురావు, దంటవీరబాబు, కొల్లి సత్తిబాబు, కేంగం శ్రీను, కేంగం దుర్గాప్రసాద్, కేంగం రాజు, కంది బాబి అధిక సంఖ్యలో భవన నిర్మాణ కార్మికులు పాల్గొన్నారు.

# జగ్గంపేటలో పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్

కాకినాడ జిల్లా జగ్గంపేట నవంబరు 1: పల్నాటి సాక్షి ప్రతినిధి: జగ్గంపేట గ్రామంలో నిర్వహించిన ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు, జగ్గంపేట నియోజకవర్గ అభివృద్ధి కమిటీ చైర్మన్ జ్యోతుల నవీన్ పాల్గొన్నారు. స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి అర్హులైన లబ్ధిదారులకు జ్యోతుల నవీన్ పెన్షన్లు అందజేశారు.

ఈ సందర్భంగా జ్యోతుల నవీన్ మాట్లాడుతూ, పేదల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యం అని పేర్కొన్నారు. ఎవరూ ఆర్థికంగా గానీ, సామాజికంగా గానీ వెనుకబడకూడదు అనే ఆలోచన తో అర్హుడైన ప్రతీ ఒక్కరికి ప్రభుత్వ పథకాల లబ్ధి అందేలా ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ప్రతిక్షణం ప్రజా సంక్షేమం, ప్రజా అభివృద్ధి కోసం కృషి చేస్తున్నారని నవీన్ తెలిపారు.



కార్యక్రమంలో ఎస్వీఎస్ అప్పలరాజు, జీను మణిబాబు, దేవరపల్లి మూర్తి, పాండ్రంగి రాంబాబు, భూపాలపట్నం ప్రసాద్, కోండ్రోతు శ్రీను, తుమ్మల కిషోర్, బండారు నాని తదితరులు పాల్గొన్నారు.

# సూరంపాలెంలో పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ



కాకినాడ జిల్లా గండేపల్లి నవంబర్ 1: పల్నాటి సాక్షి ప్రతినిధి: దేశ చరిత్రలో ఇంత పెద్ద ఎత్తున ప్రజలకు సంక్షేమం అందిస్తున్న ఏకైక రాష్ట్రం ఆంధ్ర ప్రదేశ్ అని జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ అన్నారు. గండేపల్లి మండలం సూరంపాలెం గ్రామంలో సామాజిక పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొని ఇంటింటికి వెళ్లి పులి కాటరత్నం, తోట చంద్రకాంతం, వానపల్లి పు ల్లయ్య, కేసు బో యిన సూరమ్మ తదితర లబ్ధిదారులకు పెన్షన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నెహ్రూ మాట్లాడుతూప్రజలకు అభివృద్ధి - సంక్షేమంతో కూడిన సుపరిపాలన అందిస్తున్నాం అనిఅర్హులైన ప్రతి ఒక్కరికి పెన్షన్ రూ. 3 వేల నుంచి 4 వేలకు పెంచాం అన్నారు.తల్లికి వందనం, స్త్రీ శక్తి, అన్నదాత సుఖీభవ వంటి పథకాలను విజయవంతంగా అమలు చేస్తున్నాం.అర్హత లేని వైసిపి నేతలు నేడు విమర్శలు చేస్తున్నారు.దేశంలో సంక్షేమ పథకాలు బాగా అమలు చేస్తున్న రాష్ట్రం ఏపీ ,గ్రామాల్లో సిసి రోడ్లు, డ్రైన్లు వంటి మౌలిక సదుపాయాల కల్పనతో అభివృద్ధిమయం చేస్తున్నాం అని జ్యోతుల నెహ్రూ అన్నారు.మోడీ, చంద్రబాబు, పవన్ కళ్యాణ్ నాయకత్వంలో రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం సమన్వయంతో ముందుకు సాగుతుంది.రూ. 2 వేల నుంచి 3 వేలకు ఒకేసారి పెన్షన్ పెంచుతామని చెప్పి.. నిరుపేదలను మోసం చేసిన ఘనత వైసిపిదే.. ఆర్థిక ఇబ్బందులు ఉన్న అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాల అమలు చేస్తున్నాం అని అన్నారు.పేదల సంక్షేమం - అభ్యున్నతే మా నాయకుడికి ముఖ్యంరాజకీయం కోసం విమర్శలు చేయడం తప్ప విధానపరంగా మాట్లాడే ధైర్యం వైసిపికి లేదు అని నెహ్రూ అన్నారు.ఇచ్చిన మాటకు కట్టుబడి ఇప్పటికే 90% హామీలు అమలు చేసాం.. త్వరలో మిగిలినవి కూడా అమలు చేస్తాంరాబోయే రోజుల్లో నిరుపేదలకు ఇళ్ల పట్టాలు అందిస్తాం అని ఆయన అన్నారు.కాలం చెల్లిన వైసీపీ పార్టీకి.. కూటమి ప్రభుత్వాన్ని విమర్శించే హక్కు లేదు అని నెహ్రూ విమర్శించారు. ఈ కార్యక్రమంలో ఎస్ వి ఎస్ అప్పలరాజు, కుంచె రాజా, కందుల చిట్టిబాబు, కుంచె రామకృష్ణ, సూరంపాలెం బాలు, గండేపల్లి ఎండిఓ హరికృష్ణ సత్య రెడ్డి, కర్రీ చంద్రరావు, అల్లం గోవిందు, అల్లం శ్రీను, నల్లాల శివ తదితరులు పాల్గొన్నారు.

## కంటిపూడి సత్యవతి కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్



కాకినాడ జిల్లా గండేపల్లి నవంబర్ 1:పల్నాటి సాక్షి ప్రతినిధి: గండేపల్లి సొసైటీ చైర్మన్ కంటిపూడి సత్యనారాయణ వదిన కంటిపూడి సత్యవతి ఇటీవలే మరణించారు. గండేపల్లి మండలం ఎన్ టి రాజాపురం లో కంటిపూడిసత్యవతి తనయులు కంటిపూడి సుబ్బారాయుడు, వెంకట్రావు, సురేష్ లను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేసే సత్యవతి చిత్రపటానికి నివాళులర్పించిన జగ్గంపేట శాసనసభ్యులు, తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలి సభ్యులు జ్యోతుల నెహ్రూ, కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు, జగ్గంపేట నియోజకవర్గం అభివృద్ధి కమిటీ చైర్మన్ జ్యోతుల నవీన్ వారి వెంట ఎస్వీఎస్ అప్పలరాజు, రాష్ట్ర డైరెక్టర్లు పోతుల మోహనరావు, కొత్త కొండబాబు, కందుల చిట్టిబాబు, కంటిపూడి సత్యనారాయణ, కేతిన బాబ్జి తదితరులు పాల్గొన్నారు.

## పోలాక వారి నూతన గృహప్రవేశ వేడుకకు హాజరైన దద్దాల



కనిగిరి పల్నాటి సాక్షి : గుంటూరు అన్నపూర్ణ నగర్ 5 వ లైన్ లో లివైఎస్సార్సీపీ కనిగిరి నియోజకవర్గం రైతు అనుబంధ విభాగం అధ్యక్షులు పోలాక సిద్ధారెడ్డి నూతన గృహప్రవేశ వేడుకలకు లికనిగిరి నియోజకవర్గం వైఎస్సార్సీపీ ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ హాజరైయ్యారు. అనంతరం సత్యనారాయణ వ్రతంలో ఆయన పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.ఈ సందర్భంగా పోలాక సిద్ధారెడ్డి కుటుంబ సభ్యులకు నూతన గృహప్రవేశం శుభాకాంక్షలు తెలియజేసి,మీ కొత్త ఇల్లు శాంతి, శ్రేయస్సు మరియు ఆనందంతో నిండాలని కోరుకుంటూ ఆశీర్వదించారు. ఈ గృహప్రవేశం వేడుకలో మడతల కస్తూరి రెడ్డి ,గుంటక తిరుపతిరెడ్డి,డాక్టర్ ఆవుల కృష్ణారెడ్డి, వాకమల్ల రాజశేఖర్ రెడ్డి,గొబ్బిళ్ళ శ్రీనివాస్ యాదవ్, మార్తాల వెంకటేశ్వర రెడ్డి ,మిట్ట రమేష్ రెడ్డి, పోలక శ్రీకాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## ప్రత్యేక ఆంధ్ర రాష్ట్ర సాధకుడు అమరజీవి పొట్టి శ్రీరాములు చిరస్మరణీయులు.



కనిగిరి పల్నాటి సాక్షి: ప్రత్యేక ఆంధ్ర రాష్ట్ర ఏర్పాటుకు 58. రోజులు ఆమరణ నిరాహారదీక్ష చేసి, మద్రాస్ ప్రెసిడెన్సీ నుండి ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం ఏర్పాటు కావాలని, తెలుగు మాట్లాడే ప్రజలకు స్వరాష్ట్రం ఉండాలని, ఆత్మాభిమాన కాంక్షతో, ఆంధ్ర రాష్ట్రం కోసం తన ప్రాణాలను సైతం తృణప్రాయంగా వదిలిన మహనీయుడు, రాష్ట్ర ఉద్ధారకుడు, అమరజీవి పొట్టి శ్రీరాములు గారని కనిగిరి పట్టణ ఆర్యవైశ్యులు అన్నారు. ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవ ఘనంగా సందర్భంగా శనివారం ఉదయం అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి కనిగిరి పట్టణ ఆర్యవైశ్యులు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బచ్చు వెంగాళరావు గుప్తా, నరేష్, బచ్చు శ్రీను, మాదాల సుబ్బారావు, రాచపూడి వెంకటేశ్వర్లు, కోట రాజా తదితరులు పాల్గొన్నారు.

# మొంథా తుపానులో ప్రజలకు అండగా నిలిచిన మంత్రి డా.స్వామి పనితీరును ప్రశంసించిన సీఎం చంద్రబాబు నాయుడు




అమరావతి, ఉండవల్లి : నవంబర్, 01 :మొంథా తుపానులో ప్రజలకు అండగా నిలిచిన మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి పనితీరును ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రశంసించారు. మొంథా తుఫాను సమయంలో విశేష ప్రతిభ కనబరిచిన వారికి శనివారం ఉండవల్లి ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయంలో మెమొంటోలు, సర్టిఫికెట్లను సీఎం అందించారు. ఈ సందర్భంగా మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామిని ముఖ్యమంత్రి అభినందించి ప్రశంస పత్రం, ఉత్తమ సేవా అవార్డుతో సత్కరించారు. ప్రకాశం జిల్లా మరియు విశాఖ జిల్లాలోనూ ఇన్చార్జి మంత్రిగా డా. స్వామి తుఫాను సహాయక చర్యలపై అధికారులను సమన్వయం చేసి ప్రజలకు అండగా నిలిచినందుకు గాను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రశంసించారు. ఈ సందర్భంగా మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి మాట్లాడుతూ...ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ముందు చూపు వల్ల తుఫానును సమర్థవంతంగా ఎదుర్కొన్నాం. సీఎం చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ ఆర్.టి.జి.ఎస్ ద్వారా తుఫాన్ పై నిరంతరం సమీక్షిస్తూ అధికారుల్ని, కూటమి క్యాడర్ ని ఎప్పటికప్పుడు అప్రమత్తం చేశారు.ప్రభుత్వ ముందస్తు అప్రమత్తత వల్ల ప్రాణ, పశు నష్టం నివారించగలిగాం. తుఫాన్ సమయంలో కలెక్టర్ నుంచి గ్రామ సచివాలయాల ఉద్యోగుల వరకు అంతా కష్టపడి పని చేశారని మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు. తుఫాను సమయంలో ప్రజలకు అండగా నిలిచిన ప్రతి ఒక్కరికి ఈ సందర్భంగా మంత్రి ధన్యవాదాలు తెలిపారు.

# అభివృద్ధి-సంక్షేమంతో సుపరిపాలన..

## మార్టూరులో పెన్షన్లు పంపిణీలో ఎమ్మెల్యే ఏలూరి



మార్టూరు పల్నాటి సాక్షి నవంబర్ 1: అభివృద్ధి సంక్షేమమే లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు సారధ్యంలో కూటమి ప్రభుత్వం ప్రజలకు సుపరిపాలన అందిస్తుందని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పేర్కొన్నారు.శనివారం

మార్టూరు మండలం విజయనగర్ కాలనీలో పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే ఏలూరి పాల్గొన్నారు. ప్రభుత్వం చేపట్టిన పేదల సేవలో కార్యక్రమాల భాగంగా లబ్ధిదారుల ఇంటి వద్ద పెన్షన్ అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేదల జీవనోపాధి దృష్ట్యా సంక్షేమ కార్యక్రమాలను మరింత వేగవంతం చేసిందన్నారు.అర్హులందరికీ పెన్షన్ అందేలా పంచాయతీ స్థాయిలో అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారని తెలిపారు. కొత్త అర్హుల వివరాలను పరిగణనలోకి తీసుకుని త్వరలో పెన్షన్ అందించడం జరుగుతుందన్నారు. లబ్ధిదారుల చెంతకే సంక్షేమాన్ని చేర్చే లక్ష్యంతో ప్రభుత్వం పని చేస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ గుంజి వెంకట్రావు , ఎంపీడీవో శ్రీనివాసరావు , ఎంఈఓ నాయక్ , ఈవో శ్రీనివాసరావు ,నాయకులు ఆదినారాయణ జనార్ధన్ రజాక్ , ఫరూక్ , వెంకటేశ్వర్లు, బుడే, పలువురు అధికారులు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి ఆరోగ్య సహాయనిధి చెక్కులను పంపిణి చేసిన శాసనసభ్యులు డా,, కామినేని శ్రీనివాస్





కైకలూరు ు పల్నాటిసాక్షి ప్రతినిధి: ఈరోజు ఏలూరు జిల్లా కైకలూరు మండలం వరహాపట్నం గ్రామములో గవర్నమెంట్ అస్యూరెన్స్ కమిటీ చైర్మన్, శాసనసభ్యులు డా,, కామినేని శ్రీనివాస్ వారి నివాసం వద్ద ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి హాస్పిటల్ బిల్స్ నిమిత్తం మంజూరైన చెక్కులను లబ్దిదారులకు అందజేసారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ నాయకులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.లబ్దిదారుల పేర్లు నందిగామలంక గ్రామస్థులు మేడేపల్లి ఫ్రాన్సిస్ గారికి రూ. 39,395/-కోరుకొల్లు గ్రామస్థులు వడుపు వీర వెంకట నాగ సురేష్ గారికి రూ. 57,295/- ఇద్దరు లబ్దిదారులకు గాను రూ.96,690/- మంజూరైనవి.

# అమరజీవిపొట్టి శ్రీరాములుకు ఘననివాళులు

## నివాళులు అర్పించిన. జడ్ పి చైర్మన్ వెంకాయమ్మ వై సి పి జిల్లా అధ్యక్షులు భూచేపల్లి. శివప్రసాద్ రెడ్డి



ఒంగోలు నవంబర్ 01.పల్నాటి సాక్షి: ప్రకాశం జిల్లా పార్టీ ఆఫీస్ లో ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భముగా అమరజీవి పొట్టి శ్రీరాములు చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న దర్శి %మీూా% ప్రకాశం జిల్లా వైస్సార్సీపీ అధ్యక్షులు డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి , జిల్లా పరిషత్ చైర్ పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ , ఒంగోలు ఇంచార్జి చుండూరు రవి, రాష్ట్ర వాణిజ్య విభాగం అధ్యక్షులు కుప్పం ప్రసాద్, మాజీ శాసనసభ్యులు ఆదెన్న , రాష్ట్ర కార్యదర్శి బోట్ల రామారావు, పట్టణ అధ్యక్షులు కటారి శంకర్ తదితరులు పాల్గొన్నారు

## మొంథా తుఫాన్ ప్రభావం మహిళ ఇల్లు కూలిపోవడంతో కలెక్టర్ స్పందన



బెస్తవారిపేట నవంబర్ 01.పల్నాటి సాక్షి: ప్రకాశం జిల్లా బేస్తవారిపేట మండలం గంజరపల్లి గ్రామం మోంథా తుఫాన్ కారణంగా తీవ్ర వర్షాలు కురుస్తుండగా ఒక మహిళ ఇల్లు కూలిపోయిన ఘటన ఆందోళనకు గురి చేసింది. సమాచారం తెలుసుకున్న జిల్లా కలెక్టర్ రాజాబాబు వెంటనే స్పందించారు. బాధిత కుటుంబాన్ని ఆదుకునేలా తక్షణ సహాయం అందించాలని అధికారులను ఆదేశించారు.కలెక్టర్ మాట్లాడుతూ బాధిత మహిళకు కొత్త ఇల్లు కట్టించేందుకు మంజూరు చేస్తామని అదనంగా నిత్యావసర సరుకులు అందజేస్తామని హామీ ఇచ్చారు. తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అవసరమైన సహాయాన్ని ప్రభుత్వం అందజేస్తుందని ఆయన తెలిపారు.

# అమరజీవి పొట్టిశ్రీరాములు కి నివాళి అర్పించిన వైస్సార్సీపీ నాయకులు.




మాగల్లు //ఎన్టీఆర్ జిల్లా బ్యూరో, పల్నాటి సాక్షి: ఆంధ్రప్రదేశ్ అవతరణ దినోత్సవం సందర్భంగా నందిగామ మండలం మాగల్లు గ్రామంలో కొమ్మినేని రవిశంకర్ నివాసం లో అమరజీవి పొట్టి శ్రీరాములు చిత్రపటానికిచిత్రపటానికి ఎన్టీఆర్ జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దేవినేని అవినాష్ నందిగామ నియోజకవర్గ ఇన్చార్జి మొండితోక జగన్మోహనరావు , జగ్గయ్యపేట నియోజకవర్గ ఇన్చార్జి తన్నీరు నాగేశ్వరావు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

ఆయన ఆత్మ బలిదానంతోనే ఆంధ్రప్రదేశ్ అవతరణ జరిగినది అని తెలుగువారికి ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటుకు ఆయన చేసిన బలిదానంతోనే భాషా ప్రయోక్త రాష్ట్రాలలో దేశం లోనే మొట్టమొదటిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అవతరించిందని వారు పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, పార్టీలో వివిధ హోదాలో ఉన్న ప్రముఖులు కార్యకర్తలు, పెద్దలు పాల్గొన్నారు.

# వరద బాధితులకు అండగా నిలిచిన అధికారులు,కూటమి నాయకులు.



కనిగిరి పల్నాటి సాక్షి : మొంథా తుఫాన్ నేపథ్యంలో కనిగిరి మండలం బల్లిపల్లి పంచాయతీ విశ్వనాథపురం లోని ఇటీవల కురిసిన వర్షాలకి పూరి గుడిసెలు పూర్తిగా తడవడంతో తినటానికి ఇబ్బంది పడుతున్నారు. ఈ సందర్భంగా కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి మరియు కొండ కృష్ణారెడ్డి ఆదేశాలు ప్రకారం స్థానిక తెలుగుదేశం జనసేన నాయకులు స్పందించి తక్షణమే నిత్యావసర సరుకులు బియ్యం కూరగాయులు అందచేసారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో విజయలక్ష్మి,రేషన్ డీలర్ గంగా భవాని,టీడీపీ అధ్యక్షులు గురుస్వామి రెడ్డి,ఏఎంసి డైరెక్టర్ కొండలరావు, చెరువులు ప్రెసిడెంట్ అశోక్ రెడ్డి, బాలకృష్ణ, అమరేంద్ర, జనసేన నాయకులు మధు నాయుడు మరియుతదితురులు పాల్గొన్నారు.

# నవంబర్ 1న చలో హైదరాబాద్ విజయవంతం చేద్దాం



కుప్పం /పల్నాటి సాక్షి: పద్మశ్రీ మందకృష్ణ మాదిగ అన్న ఆదేశం ఆదేశం మేరకు చిత్తూరు జిల్లా ఇన్చార్జి ధనరాజు పల్లి కిషోర్ మాదిగ సూచనలతో సుప్రీం కోర్టు చీఫ్ జస్టిస్ బి.ఆర్ గవాయ్ మీద జరిగిన దాడి నిరసిస్తూ నవంబర్ 1 న తలపెట్టిన చలో హైదరాబాద్ దళితుల ఆత్మగౌరవ ర్యాలీ. విజయవంతం చేయడానికి చిత్తూరు జిల్లా కుప్పం నుండి హైదరాబాద్ కు భారీ సంఖ్యలో బయలుదేరిన ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి మైనారిటీ మరియు అనుబంధ సంఘాల నాయకులు. ఈ కార్యక్రమంలో చిత్తూరు జిల్లా అధ్యక్షుడు ఎంపీ ప్రకాష్ మాదిగ. కుప్పం కోఇంచార్జ్ పి వెంకటేష్ మాదిగ. కుప్పం గౌరవ అధ్యక్షుడు పావన్న మాదిగ.రామ కుప్పం ఇంచార్జ్ గోవింద మాదిగ. జయప్ప మాదిగ. యువసేన పలని మాదిగ. ఎం.ఎస్.పి మైనార్టీ అధ్యక్షుడు రియాజ్ మహమ్మద్. శాంతిపురం మండల ఇంచార్జ్ రవీంద్ర మాదిగ. కుప్పం సతీష్ మాదిగ. ఈ కార్యక్రమంలో తదితరులు భారీ ఎత్తున పాల్గొన్నారు.

# ఆంధ్రప్రజల ఆత్మగౌరవం కోసం పొట్టి శ్రీరాములు ప్రాణ త్యాగం



పల్నాటి సాక్షి పిడుగురాళ్ల : ఆంధ్రప్రజల ఆత్మగౌరవం కోసం పొట్టి శ్రీరాములు చేసిన పోరాటం తెలుగు వారందరికీ స్ఫూర్తిదాయకం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సాధన కోసం ప్రాణ త్యాగం చేసిన అమరజీవి పొట్టి శ్రీరాములు ని స్మరించుకుంటూ.. ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవం పురస్కరించుకొని, ప్రతి సంవత్సరం నవంబర్ 1 న పిడుగురాళ్ల పట్టణంలోని శ్రీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవస్థానం వద్ద పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పిస్తారు. అందులో భాగంగా ఈ రోజు ఈ కార్యక్రమానికి మున్సిపల్ చైర్మన్ కొత్త వెంకట సుబ్బారావు, రాష్ట్ర వాణిజ్య విభాగ ఉపాధ్యక్షులు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కనిగిరి శ్రీనివాసరావు, పట్టణ ఆర్యవైశ్య సంఘ అధ్యక్షులు కొత్త సాంబశివరావు (వనజ) ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరై శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించిన పాండురంగ శ్రీను . ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య పెద్దలు ప్రముఖులు కట్టమూరి శంకర్రావు, పాండురంగ శ్రీనివాసరావు, కొత్త రఘురామయ్య, లక్ష్మీనారాయణ, పసుమర్తి సుబ్రమణ్యం, చిదేళ్ల రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# మొంథా తుపానులో ప్రజలకు అండగా నిలిచిన మంత్రి డా.స్వామి పనితీరును ప్రశంసించిన

## సీఎం చంద్రబాబు నాయుడు




అమరావతి, ఉండవల్లి :/ పల్నాటి సాక్షి నవంబర్, 01 : మొంథా తుపానులో ప్రజలకు అండగా నిలిచిన మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి పనితీరును ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రశంసించారు. మొంథా తుఫాను సమయంలో విశేష ప్రతిభ కనబరిచిన వారికి శనివారం ఉండవల్లి ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయంలో మెమెంటోలు, సర్టిఫికెట్లను సీఎం అందించారు. ఈ సందర్భంగా మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామిని ముఖ్యమంత్రి అభినందించి ప్రశంస పత్రం, ఉత్తమ సేవా అవార్డుతో సత్కరించారు. ప్రకాశం జిల్లా మరియు విశాఖ జిల్లాలోనూ ఇన్చార్జి మంత్రిగా డా. స్వామి తుఫాను సహాయక చర్యలపై అధికారులను సమన్వయం చేసి ప్రజలకు అండగా నిలిచినందుకు గాను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రశంసించారు. ఈ సందర్భంగా మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి మాట్లాడుతూ...ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ముందు చూపు వల్ల తుఫానును సమర్థవంతంగా ఎదుర్కొన్నాం. సీఎం చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ ఆర్.టి.జి.ఎస్ ద్వారా తుఫాన్ పై నిరంతరం సమీక్షిస్తూ అధికారుల్ని, కూటమి క్యాడర్ ని ఎప్పటికప్పుడు అప్రమత్తం చేశారు.ప్రభుత్వ ముందస్తు అప్రమత్తత వల్ల ప్రాణ, పశు నష్టం నివారించగలిగాం. తుఫాన్ సమయంలో కలెక్టర్ నుంచి గ్రామ సచివాలయాల ఉద్యోగుల వరకు అంతా కష్టపడి పని చేశారని మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు. తుఫాను సమయంలో ప్రజలకు అండగా నిలిచిన ప్రతి ఒక్కరికి ఈ సందర్భంగా మంత్రి ధన్యవాదాలు తెలిపారు.

# ఐ.ఎం.ఏ హాల్‌లో నిరంతర వైద్య విద్యా కార్యక్రమం (సి.ఎమ్.ఈ) విజయవంతం

## డా" ధూళిపాళ్ల భరత్ కుమార్ అధ్యక్షులు, ఐ.ఎం.ఏ




పల్నాటి సాక్షి పిడుగురాళ్ల : ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐ.ఎం.ఏ) పిడుగురాళ్ల బ్రాంచ్ అధ్యక్షులు డాక్టర్ ధూళిపాళ్ల భరత్ కుమార్ ఆధ్వర్యంలో పిడుగురాళ్ల ఐ.ఎం.ఏ హాల్‌లో నిరంతర వైద్య విద్యా కార్యక్రమం (సి.ఎమ్.ఈ) విజయవంతంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో ఓమెగా హాస్పిటల్స్, గుంటూరు కు చెందిన నిపుణ వైద్యులు పాల్గొని, తాజా క్యాన్సర్ చికిత్సలో ఆధునిక వైద్య పద్ధతులపై ప్రసంగించారు. డా" ఎన్.వి.ఎస్. ప్రవీణ్, కన్సల్టెంట్ రేడియేషన్ ఆంకాలజిస్ట్, క్యాన్సర్ రోగులకు ప్రిసిషన్ రేడియోథెరపీ ప్రయోజనాలను వివరించారు. అధ్యక్షులు డా" భరత్ కుమార్ మాట్లాడుతూ.. నిరంతర వైద్య విద్య కార్యక్రమాలు వైద్యుల నాలెడ్జి ని కాలానికి అనుగుణంగా అప్‌డేట్ చేయడంలో ముఖ్య పాత్ర పోషిస్తాయని, దీనివల్ల రోగులకు మరింత మెరుగైన వైద్యం అందించగలమని తెలిపారు. ఇటువంటి సి.ఎమ్.ఈ కార్యక్రమాలు మన ప్రాంత ప్రజలకు గుణాత్మక వైద్యం అందించడంలో ఉపయోగపడతాయని తెలిపారు. ఈ సి.ఎమ్.ఈ లో అనేకమంది వైద్యులు పాల్గొని ప్రశ్నోత్తర కార్యక్రమంలో చురుకుగా చర్చించారు. అనంతరం పాల్గొన్న ఒమేగా హాస్పిటల్స్ వైద్యులను అభినందించి సన్మానించారు. తదుపరి విందు ఏర్పాటు చేయబడింది. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన అధ్యక్షుడు డా" ధూళిపాళ్ల భరత్ కుమార్, సెక్రటరీ డా. బొర్రా రామ్ ప్రసాద్, ఉపాధ్యక్షుడు డా. సునీల్ కుమార్, ట్రెజరర్ డా. అలా సాంబశివ రావు గారి ప్రత్యేక కృషి అభినందనీయమన్నారు.

# సంగం డైరి పాల సీతలీ కరణ కేంద్రంను సందర్శించిన హై స్కూల్ విద్యార్థులు




పల్నాటి సాక్షి పిడుగురాళ్ళ : సమగ్ర శిక్ష అభియాన్ ఇండస్ట్రియల్ విజిట్ హెచ్ఎం కొత్త మల్లికార్జునరావు ఆధ్వర్యంలో పిడుగురాళ్ల మన్యం పుల్లారెడ్డి జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థులకు సమగ్ర శిక్ష అభియాన్ వారి సహకారంతో ఒకేషనల్ కోర్స్ ఫుడ్ ప్రాసెసింగ్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా గురజాలలోని పాల సీతలీ కరణ కేంద్రంను (సంఘం డైరీ సంవస్థను ) సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలను ఒకేషనల్ ట్రైనర్ పి పావన మూర్తి విద్యార్థులకు ఇండస్ట్రియల్ గురించి అవగాహన కల్పిస్తూ ఇందులో భాగంగా ఒకేషనల్ కోర్స్ వల్ల యువతలకు ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయన్నారు. విద్యార్థులు ఇండస్ట్రీస్ విజిట్ లో పాలపర్సంటేజ్, శుద్ధి చేసే విధానంను, విద్యార్థులతో కలిసి పాల సీతలీ కారణ కేంద్రంను (సంఘం డైరీ సంవస్థ ) వీక్షించడం జరిగింది. ఇందులో భాగంగా ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# అపహరణకు గురైన కోటీ 36 లక్షల విలువైన 800 సెల్ఫోన్లు బాధితులకు అందచేసిన జిల్లా ఎస్ పి బిందు మాధవ్



కాకినాడ, పల్నాటి సాక్షి :- కాకినాడ జిల్లాలో అపహరణకు గురైన, వివిధ కారణాలతో పోగొట్టుకున్న సెల్ ఫోన్ లలో ఐటీ కోర్ విభాగం గుర్తించి 10 వ విడతలో భాగంగా రూ. 1,36,00,000 లు విలువైన 800 మొబైల్స్ బాధితులకు శనివారం కాకినాడ జిల్లా ఎస్పీ జి బిందుమాధవ్ అందజేశారు. కాకినాడలోని జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా పోలీసు సూపరింటెండెంట్ జి బిందు మాధవ్ ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్ లో సెల్ఫోన్ల గురించి వివరాలను అందించారు. ఈ సందర్భంగా బిందు మాధవ్ మాట్లాడుతూ ఎవరైనా మొబైల్ ఫోన్ పోగొట్టుకున్న సందర్భంలో ఐటీ కోర్ కు వచ్చిన ఫిర్యాదులను సీఈఐఆర్ పోర్టల్లో నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. ఇప్పటి వరకు 10 విడతల్లో మొత్తం రూ. 5 , 37, 77 , 000 లు విలువైన 3,351మొబైల్ ఫోన్లను రికవరీ చేసి బాధితులకు అందజేసినట్లు ఎస్పీ జి బిందు మాధవ్ తెలిపారు. ఆపరేషన్ మోబి ట్రాక్కు అధునాతన డిజిటల్ ఫోరెన్సిక్, జీపీఎస్ ట్రాకింగ్, ఐఎమ్ఈఐ ట్రేసింగ్, సైబర్ నిఘా టూల్స్ ప్రధాన కారణమన్నారు. మొబైల్ పోగొట్టుకున్న వెంటనే బ్యాంక్ ఖాతాలను బ్లాక్ చేయాలని, సిమ్ కార్డు డిసేబుల్ చేయాలన్నారు. మోబి ట్రాక్ నెంబర్ 94906 17852 వాట్సాప్ యాప్ హాయ్ లేదా హాలో లేదా ఏదైనా మెసేజ్ పంపించగా , తిరిగి మీరు పొందిన ఫైల్ ద్వారా ఫిర్యాదు చేయాలని కోరారు. సెకండ్ ఫోన్లు కొనేముందు కొనుగోలు దారులు జాగ్రత్తలు పాటించాలని ఎస్పీ సూచించారు. ఈ సమావేశంలో ఐటీ కోర్ టీం సిఐ డి దుర్గా శేఖర్ రెడ్డి, ఎస్బి డిఎస్పీ కెవివి సత్యనారాయణ, డీసీఆర్బీ సిఐ రవికుమార్, ట్రాఫిక్ 1 సి ఐ ఎన్ రమేష్ ,ఐటీ కోర్ సిబ్బంది, సెల్ ఫోన్ బాధితులు పాల్గొన్నారు.

# అమరజీవి పొట్టి శ్రీరామములకి ఘన నివాళులర్పించిన సామర్లకోట ఆర్యవైశ్య సంఘ సభ్యులు



సామర్లకోట,(పల్నాటి సాక్షి): కాకినాడ జిల్లా మండల కేంద్రమైన సామర్లకోటలో ఆంధ్రప్రదేశ్ ఆవతరణ దినోత్సవం సందర్భంగా ప్రాణత్యాగం చేసిన అమరజీవి పొట్టిశ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సామర్లకోట మండల అధ్యక్షులు కుసుమంచి బాబీ,ఉపాధ్యక్షులు సంకా గుప్తా,జిల్లా సహకార్యదర్శి కటకం బాబు,సామర్లకోట పట్టణ అధ్యక్షుడు కటకం సతీష్ ఉపాధ్యక్షుడు కంచర్ల నాగేశ్వరరావు,కోశాధికారి కారుమురి పవన్,ఉత్సవ కమిటీ అధ్యక్షడు కటకం సుజన్,ఉపాధ్యక్షుడు కంచర్ల మల్లిబాబు,కోశాధికారి దొంతుల రమేష్ మరియు సంఘ సభ్యులు మురళి,కిషోర్, ప్రసాద్,రాంబాబు,భద్రరావు, ప్రకాష్,జగన్నాదరావు,వాసు తదితరులు పాల్గొని అమరజీవి పొట్ట శ్రీరాములకి ఘన నివాళులర్పించారు

# కూటమి ప్రభుత్వానికి పని తక్కువ...ప్రచారం ఎక్కువ...

# వైయస్ఆర్ సీపీ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు దేవినేని అవినాష్

తుఫాన్ కారణంగా నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి...నందిగామ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు

. కూటమి ప్రభుత్వం నిర్లక్ష్యంతోనే రైతులకు అన్యాయం... వైయస్ఆర్ సీపీ జగ్గయ్యపేట నియోజకవర్గ ఇన్ ఛార్జ్ తన్నీరు నాగేశ్వరరావు






మాగల్లు//ఎన్టీఆర్ జిల్లా బ్యూరో పల్నాటి సాక్షి: జగ్గయ్యపేట నియోజకవర్గంలో మొంథా తుఫాన్ ప్రభావం, మునేరు ఆయకట్టులో నష్టపోయిన పంట పొలాలు పరిశీలనలి కూటమి ప్రభుత్వానిది పని తక్కువ...ప్రచారం ఎక్కువగా కనిపిస్తుందని వైయస్ఆర్‌సీపీ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు దేవినేని అవినాష్ మండిపడ్డారు. శనివారం జగ్గయ్యపేట నియోజకవర్గంలో మొంథా తుఫాన్ ప్రభావం, మునేరు ఆయకట్టులో నష్టపోయిన పంట పొలాలను మాజీ సీయం వైయస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు వైయస్ఆర్ సీపీ జగ్గయ్యపేట నియోజకవర్గ ఇన్ ఛార్జ్ తన్నీరు నాగేశ్వరరావు నందిగామ మాజీ శాసనసభ్యులు డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు , జగ్గయ్యపేట నియోజకవర్గ పరిశీలకులు ఆళ్ల చల్లారావు ఎన్టీఆర్ జిల్లా రైతు విభాగ అధ్యక్షులు ఏలూరి శివాజీ తో కలిసి పరిశీలించారు. ఈ సంధర్భంగా నందిగామ మండలం మాగల్లు , రామిరెడ్డిపల్లి , కొండూరు, పెనుగంచిప్రోలు మండలంలోని గుమ్మడిదుర్రు, వెల్దుర్తిపాడు, అనిగండ్లపాడు, ముచ్చింతాల గ్రామాలలో పర్యటించి రైతులతో మమేకమై నష్టపోయిన పంటల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సంధర్భంగా నాయకులు మాట్లాడుతూ...ఒకవైపు ప్రభుత్వ పెద్దలందరూ టెక్నాలజీని ఉపయోగించి తుపాన్ ని ఎదుర్కొన్నామని గొప్పలు చెప్పుకుంటున్నారని వాస్తవం వేరేలా ఉందని అన్నారు.పంట మొత్తానికి గత వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో ప్రభుత్వమే బీమా సొమ్మును చెల్లించేదని, బీమా పరిధిలోని కి రాని రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీని జగనన్న ప్రభుత్వం చెల్లించేదన్నారు.

ఇప్పుడు కూటమి ప్రభుత్వం వచ్చాక పంటల బీమాను ఎత్తేసిందని, రైతులే ఎకరాకు రూ.200 చొప్పున చెల్లిస్తే వారికి బీమా వర్తించే పరిస్థితి వచ్చిందన్నారు. కూటమి ప్రభుత్వం తుఫాన్ కారణంగా నష్టపోయిన పంటలకు నష్టపరిహారం అందజేయాలని డిమాండ్ చేశారు.కూటమి ప్రభుత్వం నిర్లక్ష్యంతోనే రైతులకు అన్యాయం జరిగిందని, వైనమ్మ గండి పుడ్చకపోవడంతో మునేరు ఉగ్రరూపం దాల్చడంతో సుమారుగా 2500 ఎకరాల పంట పొలాలు నీట మునిగాయని తెలిపారు.గత సంవత్సర కాలంగా కూటమి ప్రభుత్వానికి తువ్వ కాలువ గండ్లను పూడ్చమని ఎన్నిసార్లు విన్నవించుకున్న పట్టించుకోలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. తువ్వ కాలువ గండ్లను ఇప్పటికీ పూడ్చకపోవడం వల్లనే రైతులు ఎక్కువగా నష్టపోయారని అన్నారు.గత డిసెంబర్ నెలలో మచిలీపట్నంలో జరిగిన జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశంలో పెనుగంచిప్రోలు మండల జడ్పీటీసీ, ఎంపీపీ లు తువ్వ కాలువ సమస్య ను ప్రస్తావించగా సాక్షాత్తు ఏపీ మంత్రివర్యులు కొల్లు రవీంద్ర గారు రానున్న 2 నెలల్లో తువ్వ కాలువ గండ్లు పుడుస్తామని హామీ ఇచ్చారని, ఇప్పటికి సంవత్సరం కావొస్తున్న కూటమి ప్రభుత్వంలో చలనం లేదని మండిపడ్డారు.కూటమి ప్రభుత్వం ఇప్పటికైన తువ్వ కాలువ గండ్లను పూడ్చి రైతులను ఆదుకోవాలని, అదేవిధంగా జగ్గయ్యపేట నియోజకవర్గంలో మొంథా తుఫాన్ కారణంగా నష్టపోయిన వరి పంటకు ఎకరానికి రూ. 50 వేలు, మిర్చి పంటకు రూ. 25 వేలు, పత్తి పంటకు రూ. 25 వేల రూపాయలు రైతులకు నష్టపరిహారం అందజేసి ఆదుకోవాలని కోరారు.

తడిసిన, రంగు మారిన మొలకలు వచ్చిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేయాలని, సీసీఐ కొనుగోలు కేంద్రాల ద్వారా పత్తిని నాణ్యత ప్రమాణాలను పరిగణలోకి తీసుకోకుండా కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర రైతు విభాగ ప్రధాన కార్యదర్శి చిరుమామిళ్ల శ్రీనివాస్ రావు , రాష్ట్ర రైతు విభాగ కార్యదర్శి నంబూరి రవి, జిల్లా రైతు విభాగ ప్రధాన కార్యదర్శి దేవినేని రామారావు, నియోజకవర్గ రైతు విభాగ అధ్యక్షులు కనగాల రమేష్, జగ్గయ్యపేట పెనుగంచిప్రోలు నందిగామ మండల పార్టీ అధ్యక్షులు ఋూడిద నరసింహారావు, పోన్నం కోటేశ్వరరావు, రేఖా శ్రీను, జగ్గయ్యపేట పెనుగంచిప్రోలు మండల రైతు విభాగ అధ్యక్షులు గూడపాటి శేషగిరిరావు, పిడికిడి కోటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు

# చలపతి అధినేత వై వి ఆంజనేయులుకు గౌరవ డాక్టరేట్ ప్రదానం

## - అవార్డు ప్రదానం చేసిన బర్లింగ్టన్ విశ్వవిద్యాలయం, వెర్మంట్,అమెరికా



గుంటూరు / పల్నాటి సాక్షి: విద్యా మరియు సామాజిక సేవా రంగంలో విశిష్ట సేవలు అందిస్తున్న చలపతి విద్యా సంస్థల అధినేత శ్రీ యలమంచిలి వీరాంజనేయులు సేవలు గుర్తించిన బర్లింగ్టన్ విశ్వవిద్యాలయం,వెర్మంట్,అమెరికా గౌరవ డాక్టరేట్ ప్రదానం చేశారు. విద్యారంగంలో గత మూడు దశాబ్దాలుగా గ్రామీణ ప్రాంత విద్యార్థుల విద్యాభివృద్ధే లక్ష్యంగా, సామాజిక సేవే పరమావధిగా కె జి నుంచి పి జి ( స్కూల్, జూనియర్ డిగ్రీ కళాశాలలు, ఇంజనీరింగ్ మరియు ఫార్మసీ కళాశాలలు) వరకు విద్యా సంస్థలను విజయపథాన నడుపబడుచున్న విద్యా ప్రధాత శ్రీ చలపతి ఆంజనేయులుకు అమెరికా బర్లింగ్టన్ విశ్వవిద్యాలయం గౌరవ డాక్టరేట్ ప్రదానం చేసి ఘనంగా సత్కరించారు.గౌరవ డాక్టరేట్ అనేది సమాజంలో మంచి పేరు ప్రఖ్యాతులు,గౌరవం కలిగిన సంఘ సేవకులను గుర్తించి గౌరవించడమే గౌరవ డాక్టరేట్ ముఖ్య ఉద్దేశ్యం. ఈ నేపథ్యంలో యలమంచిలి వీరాంజనేయులు అయినప్పటికీ చలపతి విద్యా సంస్థలు స్థాపించిన నాటి నుండి చలపతి ఆంజనేయులు గానే రాష్ట్ర ప్రజలకు సుపరిచితం. నాడు చలపతి పాఠశాల ప్రారంభించిన నాటి నుండి వేలాది మంది విద్యార్థులను దేశ విదేశాల్లో ఉన్నత స్థితి లో ఉండేలా తీర్చి దిద్దిన దార్శనికుడు, చదువుకునే పేద విద్యార్థులకు స్కాలర్షిప్ అందిస్తూ వారి విద్యోన్నతి విశేషంగా కృషి చేస్తూ%ఔ%గ్రామీణ ప్రాంతాల్లో పేదలకు మెరుగైన వైద్యం అందించాలని ఉచిత మెగా వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడం, నిరుపేదలకు మెరుగైన వైద్య సేవలకు అందేందుకు ఆర్థిక సహకారం అందించడం, అభాగ్యులకు ఉచిత అన్నదాన కార్యక్రమాలు అమలు చేయడం,అనేక దేవాలయాల నిర్మాణాలకు ఇతోధికంగా సహాయం అందించడం,ముఖ్యంగా యలమంచిలి ఫౌండేషన్ ద్వారా విద్యా, వైద్యం, ఆధ్యాత్మికమే కాకుండా ఆపద,అత్యవసర సమయంలో పలు సామాజిక సంఘ సేవా కార్యక్రమాలు నిరంతరం చేపట్టడం జరుగుతోంది. ఈ సందర్భంగా వై వి ఆంజనేయులు మాట్లాడుతూ ఈ అవార్డు వ్యక్తిగతంగా నాకు వచ్చినప్పటికీ చలపతి కి దక్కిన గౌరవంగా భావిస్తున్నానన్నారు. గౌరవ డాక్టరేట్ అవార్డు గ్రహీత, చలపతి విద్యాసంస్థలను అప్రతిహతంగా నిర్వహిస్తూ,సంఘ సేవలో గుర్తింపు పొందిన చైర్మన్ వై వి ఆంజనేయులు గారికి చలపతి కళాశాలల ప్రిన్సిపల్స్, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు ఆనందం వ్యక్తం చేస్తూ ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.

# భారత రాజ్యాంగాన్ని రక్షించుకుందాం

# ప్రజల హక్కులను కాపాడుకుందాం.



కనిగిరి పల్నాటి సాక్షి : కనిగిరి:రాజ్యాంగాన్ని రక్షించుకొని ప్రజల హక్కులను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని రిటైర్డ్ ఉపాధ్యాయులు పాప బత్తిన నారయ్య అన్నారు. శనివారం కనిగిరిలోని ఒంగోలు బస్టాండ్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి ప్రతినెల ఒకటో తేదీ అంబేద్కర్ ధర్మ పోరాట సమితి చదలవాడ బాల గురవయ్య ఆధ్వర్యంలో విగ్రహానికి పూలమాలలు వేసే కార్యక్రమంలో భాగంగా ఆయన మాట్లాడుతూ రాజ్యాంగం రక్షణ ప్రజల బాధ్యతని రాజ్యాంగం ఉంటేనే ప్రజల హక్కులు కాపాడగలుగుతాయని అన్నారు రాజ్యాంగం ద్వారా అట్టడుగు వర్గాలు మహిళలకు రాజ్యాంగం భద్రత కల్పించగలిగిందని అన్నారు ఈ సందర్భంగా అంబేద్కర్ ధర్మ పోరాట సమితి రాష్ట్ర నాయకులు చదలవాడ బాల గురవయ్య, రిటైర్డ్ ఉపాధ్యాయులు పాప బత్తిని నారయ్య మాట్లాడుతూ పాలకులు ప్రస్తుతం రాజ్యాంగాన్ని తుంగలోతకి సొంత రాజ్యాంగాలను ప్రవేశపెడుతున్నారని ఇది సరైన పద్ధతి కాదని రాజ్యాంగంలో పొందుపరిచిన ఆదేశిక సూత్రాలను సైతం పట్టించుకోకుండా ప్రజలకు హక్కులను భంగం కలిగిస్తున్నారని అన్నారు అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో మాల జేఏసీ జిల్లా నాయకులు కలవకూరి శాంతరాజు నియోజకవర్గ మాల జేఏసీ నాయకులుకొటికల బాలబాదుర్ల, జొన్నలగడ్డ ధర్మేందర్,రిటైర్డ్ పోస్ట్మాస్టర్ కుడారి కొండయ్య, రిటైర్డ్ ఉపాధ్యాయులు పందిటి చిన్న కొండయ్య, పలుకూరి భాస్కర్, వేల్పుల రాజశేఖర్ దమ్ము రవి రాయుడు జేఏసీ సహాయ కార్యదర్శి దమ్ము శ్రీనివాసులు దమ్ము శ్రీను పాపాపత్తిని చెన్నయ్య కొటికల సురేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# డేటా మైనింగ్, హెల్త్ కేర్, మిషన్ లెర్నింగ్ లో పరిశోధనకు కందిమళ్ల పూర్ణచంద్రరావుకు డాక్టరేట్



ఒంగోలు నవంబర్ 01.పల్నాటి సాక్షి: వ్యాధిగ్రస్తులకు వ్యాధి నిర్ధారణ, చౌక వైద్యం, హాస్పటల్ నిర్వహణలో ఉత్తమమైన మార్గాల అన్వేషణ.అభినందనలు తెలిపిన రైజ్ ఇంజనీరింగ్ కళాశాల యాజమాన్యం, అధ్యాపకులు, విద్యార్థులు.చీమకుర్తి పట్టణానికి చెందిన కందిమళ్ల పూర్ణచంద్రరావు గత 27 సంవత్సరాలుగా విద్యా రంగంలో విశేష సేవలందిస్తున్నారు. ఎందరో విద్యార్థులను భావిభారత పౌరులుగా తీర్చిదిద్దారు. పలు అవార్డులు కూడా అందుకున్నారు. తాజాగా డేటా మైనింగ్, హెల్త్ కేర్, మిషన్ లెర్నింగ్ లో పరిశోధన చేసి వ్యాధిగ్రస్తులకు వ్యాధి నిర్ధారణ, చౌక వైద్యం, హాస్పటల్ నిర్వహణలో ఉత్తమమైన మార్గాలను అన్వేషించారు. ఇందుకు గాను ఆచార్య నాగార్జున యూనివర్శిటీ కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగం వారు ఆయనకు డాక్టరేట్ డిగ్రీని ప్రదానం చేశారు. ప్రస్తుతం పూర్ణచంద్రరావు ఒంగోలులోని రైజ్ ఇంజనీరింగ్ కాలేజీలో అసోసియేట్ ప్రొఫెసర్గా పనిచేస్తున్నారు. డిగ్రీ అందుకున్న సందర్భంగా పూర్ణచంద్రరావుకు కళాశాల యాజమాన్యం, తోటి అధ్యాపకులు, విద్యార్థులు అభినందనలు తెలియజేశారు.

# తుఫాను బాధితులకు తక్షణ సాయం కొరకు టిడిపి నాయకుల ముందడుగు



కర్లపాలెం పల్నాటి సాక్షి ప్రతినిధి నవంబర్ 1: ఆపదలో ఉన్న తుఫాను బాధితులను ఆదుకోవటానికి కర్లపాలెం మండల టిడిపి నాయకులు ముందుకు వచ్చారు. తక్షణ సాయంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఎమ్మెల్యే నరేంద్ర వర్మ రాజు సహకారంతో అందజేసిన బియ్యం నిత్యవసర సరుకులను బాధితుల వద్దకు వెళ్లి వాటిని అందజేశారు. ఈ సందర్భంగా బాపట్ల పార్లమెంటరీ ఉపాధ్యక్షుడు నక్కల వెంకటస్వామి మాట్లాడుతూ తుఫాను లాంటి విపత్కర పరిస్థితి ఎదురైనప్పుడు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎన్నో సమీక్షలు చేసి అధికారులను పార్టీ నాయకులను బాధితుల వద్దకు పంపి వారిని ఆదుకున్నారని కొనియాడారు. అనంతరం చింతయపాలెం సొసైటీ అధ్యక్షుడు మద్దిబోయిన బుల్లయ్యా మాట్లాడుతూ బాధితులకు అవసరమైన నిత్యవసర సరుకులతో పాటు బియ్యం కూడా అందజేసి వారి అకౌంట్లోనే నగదును జమ చేయడం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఎమ్మెల్యే నరేంద్ర వర్మ రాజుకే చెల్లిందన్నారు. అనంతరం మండల ప్రధాన కార్యదర్శి షేక్ బాజీ మాట్లాడుతూ బాపట్ల నియోజకవర్గం లో ఉన్న బాధితుల వద్దకు స్వయంగా వెళ్లి ఎమ్మెల్యే నరేంద్ర వర్మ రాజు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశానుసారం నిత్యం పర్యవేక్షణ చేసి బాధితులను ఆదుకున్నారన్నారు. టిడిపి సీనియర్ నాయకుడు నీటి సంఘం అధ్యక్షుడు రాజశేఖర్ మాట్లాడుతూ చింతయపాలెం గ్రామంలో తుఫాను బాధితులకు అందజేస్తున్న నిత్యవసర సరుకులు పంపిణీ కార్యక్రమానికి విచ్చేసిన అందరికీ ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేశారు. బాధితులను గుర్తించి ఎటువంటి పక్షపాతం లేకుండా వారందరికీ అందజేస్తున్నమన్నారు. బాధితులను ఆదుకోవటానికి తెలుగుదేశం పార్టీ ఎప్పుడు ముందుంటుంది అన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు ఎమ్మెల్యే వేగేసన నరేంద్ర వర్మ రాజుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో తహసిల్దార్ పాషా, ఎంపీడీవో శ్రీనివాసరావు,%జతీశీ% సుభాని,పంచాయితీ కార్యదర్శి, టీడీపీ గ్రామ పార్టీ అధ్యక్షుడు కర్రి శ్రీను,టిడిపి నాయకులు సతీష్,ఎలుకా సుబ్బారావు, తదితరులు పాల్గొన్నారు.

# గొడే హరీష్ చేసిన సేవలను గుర్తించి ఘనంగా సన్మానించిన పత్రి రమణ,గోకవరపు వీధి సభ్యులు



ప్రత్తిపాడు,(పల్నాటి సాక్షి):: హిందూ ధర్మాన్ని పెంపొందించడానికి పలు ఆధ్యాత్మిక కార్యక్రమాలకు ధారాళంగా విరాళాలు ఇస్తూ అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్న గొడే హరీష్ పలువురికి ఆదర్శ ప్రాయుడని గురుభవాని పత్రి రమణ అన్నారు.కాకినాడ జిల్లా కిర్లంపూడి మండలం రాజుపాలెం గ్రామానికి చెందిన జిబిఆర్ రియల్ ఎస్టేట్ అధినేత గోడే హరీష్ అనేక సేవా కార్యక్రమాలతో పాటు ప్రత్తిపాడులో ఉన్న గోకవరపు వీధి యూత్ సభ్యులు ఏర్పాటు చేసిన కార్తీక వన సమారాధన కార్యక్రమానికి, నవంబర్ 3,సోమవారం జరగబోయే కోటి దీపోత్సవం కార్యక్రమానికి అధిక మొత్తంలో విరాళాలు ఇచ్చిన సందర్భంగా హరీష్ ని ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా పత్రి రమణ మాట్లాడుతూ పేదవాడి కష్టాన్ని తన కష్టంగా భావించి పలు సేవా కార్యక్రమాలు చేయడంతో పాటు పలు ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటూ పెద్ద మొత్తంలో విరాళాలు ఇస్తూ ఎంతోమందికి ఆదర్శంగా నిలిచే గుడి హరీష్ లాంటి మంచి వ్యక్తి పది కాలాలపాటు చల్లగా ఉండేలా ఆశీస్సులు ఇవ్వాలని భగవంతుణ్ణి ప్రార్థిస్తున్నామన్నారు

# సీనియర్ జర్నలిస్ట్ ఉడతా అప్పారావుకు ముద్రగడ గిరిబాబు పరామర్శ



కిర్లంపూడి,(పల్నాటి సాక్షి): సీనియర్ జర్నలిస్ట్,ది కిర్లంపూడి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఉడతా అప్పారావును శనివారం ప్రత్తిపాడు నియోజకవర్గం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముద్రగడ గిరిబాబు పరామర్శించారు.అప్పారావు మాతృమూర్తి ఉడతా నూకాలమ్మ ఇటీవల మృతి చెందారు.విషయం తెలుసుకున్న ముద్రగడ గిరిబాబు శనివారం అప్పారావు స్వగృహానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి,తమ తీవ్ర ప్రగాఢ సంతాపన్ని తెలియజేసారు.అయన వెంట కట్టు సూరిబాబు,మర్రా చిట్టిబాబు,కట్టు నాని,బులిపే గోపి,బత్తిన సత్యన్నారాయణ,నేతల నాగేశ్వరావు,మూరా నాగేశ్వరావు,సాదే డేవిడ్ రాజు, సలాది నేరయ్య,సాదే సూరిబాబు,గుద్దాటి రాజు తదితరులు ఉన్నారు.

# ప్రగతి జూనియర్ కాలేజి విద్యార్థినీ విద్యార్థులకు ట్రాఫిక్ రూల్స్ పై అవగాహన కల్పించిన ట్రాఫిక్ 1 సి ఐ ఎన్ రమేష్



కాకినాడ , పల్నాటి సాక్షి :– కాకినాడ వెంకట నగర్ నందు ఉన్న ప్రగతి జూనియర్ కాలేజి విద్యార్థినీ విద్యార్థులకు ట్రాఫిక్ రూల్స్ పైన, హెల్మెట్ వాడకం పైన, ఈవ్ టీసింగ్ మరియు సైబర్ నేరాల గురించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ , వీడియోల రూపంలో చూపించి ట్రాఫిక్ 1 సి ఐ ఎన్ రమేష్ విద్యార్థినీ విద్యార్థుల కు అవగాహన కల్పించారు . ఈ సందర్భంగా సి ఐ రమేష్ మాట్లాడుతూ మోటార్ సైకిల్స్ నడిపే ప్రతి ఒక్కరు తప్పని సరిగా హెల్మెట్ ధరించాలని, ఈ విషయమై తమ కుటుంబ సభ్యులకు , తల్లి తండ్రులకు తెలియజేయాలని సూచించారు . ట్రిపుల్ రైడింగ్, బైక్ స్టంట్స్, మైనర్ డ్రైవింగ్ వలన జరుగు ప్రమాదములు గురించి అవగాహన కల్పించారు. జీబ్రా లైన్స్ లేని ప్రదేశములలో రోడ్డు ను ఏవిధంగా దాటాలి, ట్రాఫిక్ సిగ్నల్స్ వలన ఉపయోగములు సిగ్నల్స్ చిత్రాలను చూపిస్తూ అవగాహన కల్పించారు . ఆటో లలో పరిమితికి మించి ఎక్కువ మంది ఆటో లలో ప్రయాణించరాదని, ఆటోలలో వెనుకవైపు, ఆటో డ్రైవర్ కి ఇరువైపులా కూర్చోరాదని , అలాగే బస్సులలో ఫుట్ పాత్ ప్రయాణం చేయరాదని , ఒక వేల చేస్తే ఏర్పడే ప్రమాదాలను గురించి అవగాహన కల్పించారు . ట్రాఫిక్ రూల్స్ పాటించకుండా అతి వేగముగా నడపడం వలన కలుగు ప్రమాదాలు , సీట్ బెల్ట్ పెట్టుకోకుండా వాహనాలు నడపడం వలన కలుగు ప్రమాదాలు , బైక్ స్టంట్స్ చేయడం వలన కలుగు ప్రమాదాలు , హెల్మెట్ పెట్టుకోకుండా మోటార్ సైకిల్స్ నడపడం వలన కలుగు ప్రమాదాలు , సడన్ డోర్ ఓపెన్ వలన జరుగు ప్రమాదములు గురించి

పవర్ పాయింట్ ప్రజెంటేషన్ , వీడియోల రూపంలో చిత్రాలను చూపించి విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కల్పించారు . ఈవ్ టీజింగ్ , మహిళల భద్రతల గురించి కూడా అవగాహన కల్పించారు . సైబర్ నేరాలలో భాగముగా ఆన్లైన్ మోసాలు, ఫేక్ లోన్స్ మోసాలు, ఆన్లైన్ జాబ్స్/వర్క్స్ , డిజిటల్ అరెస్టు , 112, 1930, 1972 కాల్స్ యొక్క ఉపయోగములు గురించి అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమం నందు ఎస్ ఐ బి శంకర్ రావు , ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు

